విలేఖరులు కావలెను
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాధాన్యత కలదు)
పూర్తి వివరములకు : 6281086394 సంప్రదించగలరు
ఎడిటర్ చల్లా శ్రీకాంత్

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM
RNI : APBIL/2023/86665

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 262 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | ఆదివారం 27 అక్టోబర్ 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00
GUNTUR | VOL-01 | ISSUE - 262 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 27 SUNDAY SEPTEMBER 2024 | PAGES : 8 | Rs :2-00




## పవన్ ఆదేశాలతో కదిలిన యంత్రాంగం..

## సరస్వతి పవర్ భూముల్లో అధికారుల సర్వే

అమరావతి: సరస్వతి పవర్ సంస్థ భూముల వ్యవహారంపై డిప్యూటీ సీఎం ఆదేశాలతో అధికార యంత్రాంగం కదిలింది. 'పల్నాడు జిల్లా దాచేపల్లి, మాచవరం మండలాల్లో సరస్వతి పవర్ సంస్థకు చెందిన భూముల్లో అటవీశాఖ భూములు ఏమైనా ఉన్నాయా? ఉంటే వాటి విస్తీర్ణం ఎంత ఉందో పేర్కొంటూ నివేదిక ఇవ్వాలి' అని ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అటవీ పర్యావరణ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో దాచేపల్లి డీఆర్వో ఆధ్వర్యంలో అటవీశాఖ సిబ్బంది శనివారం దాచేపల్లి, మాచవరం మండలాల్లో సర్వే నిర్వహిస్తున్నారు. సరస్వతి పవర్ సంస్థకు ఉన్న 1,515.93 ఎకరాల్లో ప్రకృతి సంపద, వాగులు, వంకలు, కొండ భూములు ఉన్నాయనే సమాచారం వెలుగుచూసిన నేపథ్యంలో పవన్‌కల్యాణ్ అధికార యంత్రాంగంతో మాట్లాడారు. ఆ సంస్థకు చెందిన భూముల్లో జలవనరులు, ప్రభుత్వ భూములు ఏ మేరకు ఉన్నాయో తెలియజేయడంతో పాటు అటవీ భూముల అంశాన్ని సమగ్రంగా పరిశీలించాలని ఆదేశించారు. వాగులు, వంకలు, కొండలు ఆ భూముల్లో ఉన్నందున పర్యావరణ అనుమతులు ఎలా పొందారో తెలియజేయాలని కాలుష్య నియంత్రణ మండలి అధికారులనూ ఉపముఖ్యమంత్రి కోరారు.

## నందిగం సురేష్, బోరుగడ్డ అనిల్‌పై హత్యాయత్నం కేసు



అమరావతి: వైకాపా నేత నందిగం సురేష్, రౌడీషీటర్ బోరుగడ్డ అనిల్‌పై తుళ్లూరు పోలీసు స్టేషన్‌లో హత్యాయత్నం కేసు నమోదైంది. భాజపా నేత, ప్రస్తుత మంత్రి సత్యకుమార్‌పై దాడి ఘటనలో వారిపై ఈ కేసు నమోదైంది. ఇందులో ఏ1గా సురేష్, ఏ2గా బోరుగడ్డ అనిల్‌ను చేర్చారు. మూడు రాజధానుల శిబిరం వద్ద 2023లో సత్యకుమార్‌పై దాడి జరిగింది. రాజధాని రైతులకు సంఘీభావం తెలిపి వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. సత్యకుమార్‌పై దాడికి సంబంధించి భాజపా నేతలు 25 మందిపై ఫిర్యాదు చేశారు.

## మస్క్‌పై ఇస్రో చైర్మన్ ప్రశంసలు



న్యూఢిల్లీ : స్పేస్‌ఎక్స్‌సంస్థ ద్వారా అంతరిక్షరంగంలో దూసుకెళ్తున్నారు ఎలాన్‌మస్క్ . ఆయన వినూత్న ఆలోచనలను ఇస్రో ఛైర్మన్ ఎస్ సోమనాథ్ కొనియాడారు. ఐఐటీ దిల్లీలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ.. ఆయన చేస్తోన్న కృషి వల్లే అంతరిక్ష రంగం ఇప్పుడు ప్రతిఒక్కరినీ ఆకర్షిస్తోందన్నారు. "స్పేస్‌ఎక్స్ ఇటీవల చాప్‌స్టిక్స్ తరహాలోని మెకానికల్ ఆర్మ్స్‌తో స్టార్‌షిప్ రాకెట్ బూస్టర్‌ను పట్టుకోగలిగింది. ఇస్రో ఎప్పుడు అలా చేస్తుందని అంతా అడుగుతున్నారు. మనలోని ఒక వ్యక్తి అయిన ఎలాన్‌మస్క్ ఈ సరికొత్త ఐడియాతో అందరినీ అబ్బురపరిచారు. ఆయన ఏం చేస్తున్నారని, ఆయన్ను మించి ఎలాంటి విభిన్న ఆలోచనలతో ముందుకు రాగలమని ప్రతి ఒక్కరు ఆలోచిస్తున్నారు. అద్భుతమైన పనితీరు చూపుతోన్న గొప్పవ్యక్తి ఆయన అని నేను భావిస్తున్నారు. మస్క్ పనితీరు నుంచి మనమంతా ప్రేరణపొందాం. దానివల్లే అంతరిక్ష రంగం ఇప్పుడు ప్రతి ఒక్కరినీ ఆకర్షిస్తోంది. ఈ రంగం ప్రభావం దేశ ఆర్థిక, ఉపాధి కల్పనపై ఉండటంతో ప్రైవేటు భాగస్వామ్యం కోసం కేంద్రం చొరవ తీసుకుంది" అని సోమనాథ్ మాట్లాడారు. స్పేస్‌ఎక్స్ సంస్థ అంతరిక్ష ప్రయోగ రంగంలో ఇటీవల సరికొత్త రికార్డ్ సృష్టించింది. ఆ సంస్థ తాజాగా ప్రయోగించిన భారీ స్టార్‌షిప్ రాకెట్ బూస్టర్ నింగిలోకి దూసుకెళ్లి, ఆ తర్వాత లాంచ్‌ప్యాడ్ (లాంచ్‌టవర్) వద్దకు సురక్షితంగా చేరుకుంది. ఇటీవల రెండు దశల (బూస్టర్, వ్యోమనౌక) స్టార్‌షిప్ రాకెట్?ను నింగిలోకి ప్రయోగించారు. నింగిలోకి ఎగిరిన 7 నిమిషాల తర్వాత బూస్టర్ క్రమంగా కిందకు దిగుతూ లాంచ్‌టవర్‌కు సురక్షితంగా తిరిగొచ్చింది. చాప్‌స్టిక్స్‌లా పనిచేసే మెకానికల్ ఆర్మ్స్‌తో లాంచ్‌టవర్ దాన్ని పదిలంగా ఒడిసిపట్టుకుని చరిత్ర సృష్టించింది. తొలిసారే విజయవంతంగా ఈ ప్రక్రియను పూర్తిచేయడంతో ప్రశంసలు వెల్లువెత్తాయి.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్లాన్ ఇదే-కూటమి పార్టీలకు చంద్రబాబు దిశానిర్దేశం..!



మంగళగిరి:ఏపీలో త్వరలో రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగబోతున్నాయి. తాజాగా అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కూటమి పార్టీలకు ఈ ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా మారాయి. దీంతో ఈ రెండు సీట్లను ఎలాగైనా గెలిచేందుకు శ్రమిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు ఇవాళ కూటమి పార్టీలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇందులో రెండు ఎమ్మెల్సీ సీట్లు ఎలా గెలవాలో మూడు పార్టీలకు చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

## నా బిడ్డలపై ప్రమాణం చేస్తా.. జగన్, సుబ్బారెడ్డి చేస్తారా?: వైఎస్ షర్మిల




విజయవాడ: వైవీ సుబ్బారెడ్డి.. జగన్ మోచేతి నీళ్లు తాగే వ్యక్తి అని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. విజయవాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.సుబ్బారెడ్డి వ్యాఖ్యపై స్పందించారు. "నా బిడ్డలు కూడా మీ కళ్ల ముందే పెరిగారు.. వారికి అన్యాయం చేయాలని ఎలా అనిపించింది. అన్ని విషయాలు తెలిసి కూడా బాబాయి ఎందుకిలా మాట్లాడుతున్నారు" అని కన్నీటి పర్యంతమయ్యారు.

**భారతి పేరుతో ఆస్తులుంటే ఆమె ఎందుకు జైలుకు వెళ్లలేదు?**

"జగన్ పదవులు ఇస్తే సుబ్బారెడ్డి అనుభవిస్తున్నారు.. ఆయన అలా మాట్లాడకపోతే ఇంకెలా మాట్లాడుతారు. జగన్ సీఎంగా ఉన్నప్పుడు సుబ్బారెడ్డి, ఆయన కుమారుడు ఆర్థికంగా లాభపడ్డారు. సుబ్బారెడ్డే కాదు.. సాయిరెడ్డి కూడా అలాగే మాట్లాడొచ్చు. ఎందుకంటే ఆయన కూడా వాళ్ల టీమ్‌లోనే ఉన్నారు. జగన్ పక్కన వాళ్లు ఉన్నారని తెలిసి కూడా నిన్న రాసిన లేఖలో వాళ్ల పేర్లు ప్రస్తావించాను. నేను చెబుతున్నది నిజమని ప్రమాణం చేయగలను. సుబ్బారెడ్డి చెబుతున్నది కూడా నిజమని ఆయన ప్రమాణం చేయగలరా? నలుగురు మనవళ్లకు ఆస్తిలో సమాన వాటా అని రాజశేఖర్‌రెడ్డి బ్రతికుండగానే చెప్పారు. ఇది నిజం.. నా బిడ్డలమీద ప్రమాణం చేసి చెబుతున్నా. ఇది నిజం కాదని.. సుబ్బారెడ్డి, జగన్ ఇద్దరూ వారి బిడ్డలపై ప్రమాణం చేసి చెప్పగలరా? నాకు రావాల్సిన ఆస్తిలో వాటా ఇవ్వకుండా ఏవో చెబితే ఎలా? నా మేలు కోరతానని వైఎస్‌కు జగన్ మాట ఇచ్చారు. సాక్షిలో, భారతి సిమెంట్స్‌లో వాటాలు మావని జగన్ ఎలా చెబుతారు? కంపెనీలకు భారతి, జగతి అని వాళ్ల పేర్లు పెట్టుకున్నారట. ఆరోజు ఆ పేర్లు పెట్టుకోగలిగారంటే కారణం.. రాజశేఖర్‌రెడ్డి అనుమతి చ్చారు, నేను అడ్డు చెప్పలేదు కాబట్టే. పేర్లు పెట్టుకున్నంత మాత్రాన ఆస్తులు మొత్తం వారివే అనే రూల్ ఏమైనా ఉందా? ఆస్తులు మొత్తం(మిగతా 4వ పేజీలో)

## ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఇక గాడిలో పడుతున్నట్లే



న్యూఢిల్లీ : గత కొన్నేళ్లుగా తీవ్ర సవాళ్లను ఎదుర్కొంటున్న ప్రపంచ ఆర్థికవ్యవస్థ త్వరలోనే గాడిలో పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న ఆర్థికశాఖ మంత్రి మీడియానుద్దేశించి ప్రసంగించారు. ప్రపంచ దేశాలు, బహుపాక్షిక ఆర్థికసంస్థల మధ్య ఆర్థిక సమన్వయం పెరుగుతున్న నేపథ్యంలో ప్రపంచ ఆర్థికవ్యవస్థకు మంచి రోజులు రానున్నాయని ఆమె పేర్కొన్నారు. "ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్, ప్రపంచబ్యాంకు సంయుక్తంగా నిర్వహించిన చర్చలతో ప్రపంచ ఆర్థికవ్యవస్థ గాడిలో పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు ప్రపంచదేశాలు భావిస్తున్నాయి. ఫండ్, కేంద్ర బ్యాంకులు, వివిధ సంస్థలు, ప్రభుత్వాలు చేసిన ప్రయత్నాల వల్ల ద్రవ్యోల్బణం కొంతమేర తగ్గింది. దీనివల్ల ప్రపంచ ఆర్థికవ్యవస్థ తిరిగి పుంజుకుంటుంది. అభివృద్ధి చెందిన దేశాల ఆర్థికవ్యవస్థల్లోనూ వృద్ధి శాతం పెరుగుతోంది. అయితే ఈ విషయంలో దేశాలన్నీ మరింత జాగ్రత్త వహించాలి. ఎందుకంటే ఆర్థికవ్యవస్థలు స్థిరంగా ఉన్నాయి కానీ, వెంటనే పుంజుకునేలా లేవు" అని నిర్మలా సీతారామన్ అన్నారు. కొవిడ్ మహమ్మారి, పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణ ప్రభావం ప్రపంచదేశాల ఆర్థిక వ్యవస్థలపై ఎక్కువగా ఉందని ఆమె పేర్కొన్నారు. కొవిడ్ సమయంలో ప్రపంచదేశాలు అధికంగా రుణాలు తీసుకోవడం వల్ల ద్రవ్యలోటుపై నియంత్రణ కోల్పోయాయని.. దానిని సహేతుకమైన సంఖ్యకు తీసుకురావడానికి సరైన చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. భారత్ ప్రపంచదేశాల నుంచి పెద్దమొత్తంలో దిగుమతులు చేసుకోవడం వల్ల దేశ ఆర్థికవ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతోందని ఆందోళన వ్యక్తంచేశారు. దేశంలో సంప్రదాయ ఉత్పత్తులు పెద్ద మొత్తంలో ఉత్పత్తి కాకపోవడం వల్ల ఎగుమతుల్లో పెరుగుదల కనిపించట్లేదని తెలిపారు. భారత్ అంతర్గత సవాళ్ల కంటే బాహ్య సవాళ్లను అధికంగా ఎదుర్కొంటోందని.. అయినా సాధ్యమైనంత వేగంగా వృద్ధి చెందడానికి ప్రయత్నిస్తోందని పేర్కొన్నారు. పెట్టుబడిదారులు భారత్‌లో పెట్టుబడులు పెట్టడానికి ముందుకువస్తే వాణిజ్య నిబంధనలను మరింత సరళీకరించడానికి ప్రయత్నిస్తామన్నారు. ప్రస్తుతం దేశంలో ఆర్థిక సంస్కరణలు జరుగుతున్నాయని, పరిస్థితులకు అనుగుణంగా ఇవి కొనసాగుతూనే ఉంటాయని వెల్లడించారు. పెట్టుబడిదారులకు మరింత ఆకర్షణీయంగా ఉండడానికి మరిన్ని చర్యలు తీసుకుంటామని నిర్మలా సీతారామన్ తెలిపారు.

## మంత్రి లోకేశ్‌కు శాన్‌ఫ్రాన్సిస్కోలో అపూర్వ స్వాగతం



శాన్‌ఫ్రాన్సిస్కో: పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా అమెరికాలోని శాన్‌ఫ్రాన్సిస్కో నగరానికి చేరుకున్న ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్‌కు అక్కడి తెలుగు ప్రముఖులు, తెలుగుదేశం పార్టీ అభిమానులు ఘన స్వాగతం పలికారు. "ప్రపంచ ఐటీ రంగంలో తెలుగువారు ఓ వెలుగు వెలుగుతున్నారంటే అందుకు తెదేపా జాతీయాధ్యక్షుడు, ఏపీ సీఎం చంద్రబాబు ముందుచూపు వల్లనే. భారత దేశ ఐటీ రంగంలో హైదరాబాద్ హైటెక్ సిటీ పేరు చెప్పగానే చంద్రబాబు గుర్తుకు రాక మానరు. 2000 సంవత్సరంలోనే విజన్ 2020 అంటూ ఐటీ రంగం సాధించబోయే అభివృద్ధిని అంచనా వేసిన విజనరీ లీడర్ చంద్రబాబు. ఆ క్రమంలోనే తండ్రి అడుగుజాడల్లో నడుస్తున్న మంత్రి లోకేశ్ 2047 నాటికి వికసిత్ ఆంధ్ర ప్రదేశ్ సాధనకు అహర్నిశలు శ్రమిస్తున్నారు" అని ఎన్నారై ప్రముఖులు కొనియాడుతున్నారు. తన తండ్రి రాజకీయ వారసత్వంతో పాటు ఐటీ రంగంపై చంద్రబాబుకు ఉన్న ప్రత్యేక శ్రద్ధను కూడా లోకేశ్ పుణికి పుచ్చుకున్నారు. ఈ క్రమంలోనే ఏపీలో పెట్టుబడులే లక్ష్యంగా ఆయన నేటి నుంచి అమెరికాలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా శాన్‌ఫ్రాన్సిస్కో విమానాశ్రయంలో లోకేశ్‌కు ఘన స్వాగతం పలికేందుకు తెదేపా ఎన్నారై నేతలు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఏపీలో ఎన్డీఏ కూటమి 'అఖండ' విజయం సాధించిన తర్వాత తొలిసారిగా లోకేశ్ అమెరికాలో పర్యటిస్తున్నారు. తెదేపా ఘన విజయం సాధించడంతో పార్టీ ఎన్నారై నేతలు, కార్యకర్తలు ఫుల్ జోష్‌లో ఉన్నారు. మంగళగిరి ఎన్నికల్లో ఆల్ టైం రికార్డు బద్దలు కొట్టి తిరుగులేని విజయం సాధించి మంత్రి అయిన లోకేశ్‌కు ఘన స్వాగతం పలికారు. ఆయనకు స్వాగతం పలికిన వారిలో ఎన్నారై తెదేపా యూఎస్‌ఏ కో ఆర్డినేటర్ జయరాం కోమటి, ఎన్నారై తెదేపా మీడియా కో ఆర్డినేటర్ సాగర్ దొడ్డపనేని, స్థానిక తెదేపా నేతలు శశి దొప్పలపూడి, శ్రీకాంత్ దొడ్డపనేని, తెదేపా జోనల్ ఇన్‌ఛార్జి రవి మందలపు, ఐటి సర్వ్ ప్రతినిధులు వినోద్ ఉప్పు, సతీశ్ మండువ, సురేశ్ మానుకొండ తదితరులు ఉన్నారు. అక్టోబర్ 25 నుంచి నవంబర్ 1వ తేదీ వరకు మంత్రి లోకేశ్ అమెరికాలో పర్యటిస్తారు. ఈనెల 29న లాస్‌వేగాస్ నగరంలో జరగనున్న ఐటీ సర్వీస్ సినర్జీ 9వ సదస్సుకు హాజరుకా నున్నారు. ఏపీలో పెట్టుబడులు పెట్టేలా పలు ప్రముఖ ఐటీ కంపె నీల ప్రతినిధులతో భేటీ కానున్నారు. అట్లాంటాలో ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమ ంలో పాల్గొంటారు. ఈ సందర్భంగా నిర్వహించే సభకు ఎన్నారై తెదేపా నేతలు, అభిమానులు, ఎన్నారైలు భారీ సంఖ్యలో హాజరుకానున్నారు.

## అనంతపురం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం.. ఆరుగురి మృతి



శింగనమల: అనంతపురం జిల్లాలో శనివారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. శింగనమల మండలం నాయనపల్లి క్రాస్ వద్ద లారీని కారు ఢీకొంది. టైరు పగిలి అదుపుతప్పిన కారు..ఎదురుగా వస్తున్న లారీనీ ఢీకొట్టడంతో నుజ్జునుజ్జు అయింది. ఈ ప్రమాదంలో కారులోని ఆరుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. వీరంతా తాడిపత్రిలో నగర కీర్తన వేడుకలో పాల్గొని తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మృతులంతా అనంతపురానికి చెందిన సంతోష్, షణ్ముక్, వెంకన్న, శ్రీధర్, ప్రసన్న, వెంకీగా గుర్తించారు.

## 'వారి గొంతు నేనెప్పటికీ మర్చిపోలేను': సీజేఐ ఆసక్తికర వ్యాఖ్యలు



న్యూఢిల్లీ : ఆకాశవాణి లో హిందీ, ఇంగ్లీష్, సంస్కృతం భాషల్లో వచ్చే వార్తలు వింటూ తాను పెరిగానని అన్నారు భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ .సుప్రీంకోర్టు వజ్రోత్సవాల్లో భాగంగా సీజేఐ తాజాగా ఆల్ ఇండియా రేడియోతో ప్రత్యేకంగా ముచ్చటించారు. ఈసందర్భంగా ఆకాశవాణిలో ప్రజెంటర్‌గా తన కెరీర్ తొలినాళ్లను గుర్తు చేసుకున్నారు. "ఆల్ ఇండియా రేడియోతో నా అనుబంధం చాలా ఏళ్ల కిందటే మొదలైంది. అప్పట్లో మా అమ్మానాన్నలతో కలిసి ఆకాశవాణిలో వచ్చే వార్తల బులిటెన్‌లను వింటూ నా బాల్యం గడిచింది. 'ఆకాశవాణి.. ఈ రోజు వార్తలు చదువుతున్నది' అంటూ ప్రముఖ న్యూస్ ప్రజెంటర్లు దేవకీ నందన్ పాండే, పమీలా సింగ్, లోతికా రత్నం లాంటి వారు చెబుతుంటే అలా వింటూ ఉండేవాణ్ని. వారి గొంతూ ఎప్పటికీ మర్చిపోలేను" అని సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ తెలిపారు. "మా అమ్మకు శాస్త్రీయ సంగీతంలో ప్రావీణ్యం ఉంది. ఆమె ఆల్‌ఇండియా రేడియోలో కార్యక్రమాలు చేసేవారు. అలా నేను బాల్యంలో చాలాసార్లు ముంబయిలోని స్టూడియోకు వెళ్లా. 1974లో దిల్లీకి మారిన తర్వాత ఆకాశవాణికి ఆడిషన్ ఇచ్చా. 19 ఏళ్ల వయసులో న్యూస్ ప్రజెంటర్‌గా చేరా. హిందీ, ఇంగ్లీష్‌లో ప్రోగ్రామ్‌లు చేసేవాణ్ని. నా తొలి ప్రోగ్రామ్ నాకు ఇంకా గుర్తుంది. ఆ రోజుల్లో పాశ్చాత్య మ్యూజిక్ కార్యక్రమాలకు హోస్ట్‌గా వ్యవహరించా'' అని ఆకాశవాణితో తనకున్న అనుబంధాన్ని సీజేఐ పంచుకున్నారు. ఈసందర్భంగా సుప్రీంకోర్టులో సాంకేతికపరమైన మార్పులు, న్యాయవ్యవస్థలో మహిళల భాగస్వామ్యం వంటి అంశాలపై జస్టిస్ చంద్రచూడ్ మాట్లాడారు. మహిళలకు సమాన అవకాశాలు కల్పిస్తే వారు మరింత రాణిస్తారని అన్నారు.

# ఎడిటోరియల్

## కాంగ్రెస్‌కు 'హరియాణా' దరువు!

మహారాష్ట్ర, జార?ండ్ అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడటంతో ఆ రాష్ట్రాల్లో పార్టీలన్నీ అస్త్ర శస్త్రాలు సిద్ధం చేసుకుంటున్నాయి. ఒంటరిగా పోటీ చేసి నెగ్గేంత విశ్వాసం ఏ పార్టీకీ లేకపోవటంతో కూటములుగా కదులుతున్నాయి. మహారాష్ట్రలో బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమిలో సీట్ల సర్దుబాటు రెండురోజుల క్రితమే కుదరగా, విపక్ష మహా వికాస్ అఘాడీ(ఎంవీఏ)లో బుధవారం సర్దుబాటు ప్రక్రియ పూర్తయింది. అయినా అరడజను సీట్లకు సంబంధించి ఇంకా పంచాయతీ తెగలేదు. జార?ండ్‌లో సైతం బీజేపీ, జేఎంఎం శిబిరాల్లో సర్దుబాట్లు ఒక కొలిక్కివచ్చాయి. కేంద్రంలో అధికారం ఉంది గనుక బీజేపీకి పెద్దగా దిగులేమీ లేదు. సొంత పార్టీలో అధిష్ఠానం మాట చలామణి అవుతుంది. కూటమి పక్షాలు సైతం కాస్త అటూ ఇటూగా బీజేపీకి తలాడిస్తాయి. ఎటొచ్చీ సమస్యంతా కాంగ్రెస్‌కే. కొత్తగా ఎన్నికలొచ్చి పడినప్పుడల్లా పాత ఖాతాలు ముందేసుకుని ఇంటా బయటా కూడా ఒత్తిళ్లు తెచ్చేవారు ఎక్కువే. మొన్నటి హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ బొక్కబోర్లా పడ్డాక, దాదాపు అన్ని రాష్ట్రాల్లోనూ... సొంత పార్టీలో సరే సరి... కూటముల్లో కూడా కాంగ్రెస్ అధి నేతల మాటకు విలువుండటం లేదు. అందుకు తాజా సర్దుబాట్లు, ఆ సందర్భంగా వచ్చిన విమర్శలు తార్కాణం. హరియాణాలోని 90 స్థానాల్లో బీజేపీ 48 గెల్చుకోగా అంతర్గత పోరుతో సతమతమైన కాంగ్రెస్ 37తో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. అది మొదలు కశ్మీర్‌లోని నేషనల్ కాన్ఫరెన్స్ మొదలు కొని యూపీ, మహారాష్ట్ర, జార?ండ్ రాష్ట్రాల్లోని మిత్రుల వరకూ అన్నిచోట్లా ఆ పార్టీ పనితీరుపై, దురహంకారంపై విమర్శలు వచ్చిపడ్డాయి. పార్టీ రాష్ట్ర నాయకత్వాల నుంచి వచ్చిన ప్రతిపాదనలు మిత్రుల ముందుపెట్టగానే వారు అంతెత్తున విరుచుకు పడటంతో కాంగ్రెస్ అధినాయకత్వానికి దిక్కుతోచని స్థితి ఏర్పడింది. హరియాణా ప్రభావం ఏ స్థాయిలో ఉందో మహారాష్ట్ర పంపకాలే రుజువుచేస్తాయి. అక్కడి 288 స్థానాల్లో ఎంవీఏ ప్రధాన పక్షాలు కాంగ్రెస్, ఎన్సీపీ (శరద్ పవార్), ఉద్ధవ్ నేతృత్వంలోని యూబీటీ శివసేనలు సమానంగా అంటే 85 సీట్ల చొప్పున పోటీచేయటానికి బుధవారం అంగీకారం కుదిరింది. కూటమిలోని సమాజ్‌వాదీ, ఆప్, సీపీఐ, సీపీఎం, ఇతరేతర పార్టీల కోసం 18 స్థానాలు విడిచి పెట్టగా, ముంబైలో 3, విదర్భలో 12 స్థానాలు అనిశ్చితిలో ఉన్నాయి. ఈ 15 తమకే ఇవ్వాలన్నది కాంగ్రెస్ డిమాండ్. పాతకాలంలో వేరు. కాంగ్రెస్ మెజారిటీ సీట్లలో పోటీచేసేది. ఎన్సీపీ, ఇతర మిత్ర పక్షాలూ సరిపెట్టుకునేవి. గత అసెంబ్లీ ఎన్నికల సంగతే చూస్తే అప్పట్లో కాంగ్రెస్ 145 చోట్ల పోటీచేసింది. యూపీఏ కూటమిలోని ఎన్సీపీ 123, ఇతరులు 17 తీసుకున్నారు. మరో మూడు ఇతరులకిచ్చారు. అప్పుడు శివసేన బీజేపీతో చెలిమి చేసి 124 తీసుకోగా, బీజేపీ 152 చోట్ల పోటీ చేసింది. ఇలా ప్రతిచోటా హరియాణా భంగపాటు కాంగ్రెస్‌కు పెద్ద అడ్డంకిగా మారింది. అధినేతలు తమ వారికి హరియాణా సంగతి గుర్తుచేస్తుంటే... మిత్రులు సైతం కాంగ్రెస్‌కు ఆ బాణీయే వినిపించటం గమనించదగ్గది. తమకు అన్యాయం జరుగుతోందని అధిష్ఠానానికి మొరపెట్టుకున్న పార్టీ నేతల తరఫున పవార్, ఉద్ధవ్ ఠాక్రేలతో కాంగ్రెస్ సీనియర్ నేతలు మాట్లాడినా పెద్దగా ఫలించక పోవటంతో కూటమి నుంచి బయటకు రావాలన్న ప్రతిపాదన కూడా వచ్చిందంటున్నారు. చివరకు పవార్ జోక్యం తర్వాతైనా ఉద్ధవ్ శివసేన ఆ 15 వదులుకోవటానికి సిద్ధపడటం లేదు. నామినేషన్ల పర్వం ముగిసేనాటికి తిరుగుబాట్లు, కప్పదాట్లు సహజంగానే ఉంటాయి. కానీ బలంగా బేరసారా లాడే స్థితి కాంగ్రెస్‌కు లేదన్నది వాస్తవం. బీజేపీలో అసమ్మతి స్వరాలు అక్కడక్కడ వినిపిస్తున్నా అవి పట్టించుకోవాల్సినంతగా లేవని ఆ పార్టీ అధినాయకత్వం నిర్ణయానికొచ్చేయటం గమనించదగ్గది. మిత్రుల అసంతృప్తిని సైతం అది బేఖాతరు చేస్తోంది. అంతా సవ్యంగా సాగుతున్నప్పుడూ, అనుకోని విజయాలు సైతం చేజిక్కించు కుంటున్నప్పుడూ సహజంగానే ఎవరినీ లెక్కచేసే పరిస్థితి ఉండదు. పాలక మహాయుతిలో కుదిరిన ఒప్పందం ప్రకారం బీజేపీ 152-155 స్థానాల్లో పోటీచేయాలని నిర్ణయించగా, షిండే శివసేనకు 78-80 మధ్య, అజిత్ పవార్ ఎన్సీపీకి 52-54 మధ్య ఇవ్వాలన్న అవగాహన కుదిరింది. ఇప్పటికే వంద స్థానాల్లో బీజేపీ తన అభ్యర్థుల్ని కూడా ప్రకటించింది. అభ్యర్థుల ఎంపికపై ఆ పార్టీలో అసంతృప్తి లేకపోలేదు. అలాగే మిత్రులనుంచి కూడా సణుగుడు జాస్తిగానే ఉంది. అయినా అందరినీ దారికి తేవొచ్చన్న అభిప్రాయంతోనే బీజేపీ పెద్దలుండటం గమనించదగ్గది. ఇప్పటికే మూడో జాబితా కూడా విడుదల చేసి మొత్తం 41 స్థానాల్లో అభ్యర్థుల్ని ఖరారు చేసు కున్న జార?ండ్ ముక్తి మోర్చా (జేఎంఎం) నుంచి కాంగ్రెస్‌కు 29కి మించి వచ్చేలా లేవు. 81 స్థానా లున్న జార?ండ్ రాష్ట్రంలో ఆర్జేడీ, వామపక్షాలకు 11 స్థానాలివ్వాలని నిర్ణయించారు. 9 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరుగుతున్న ఉత్తరప్రదేశ్‌లో కనీసం మూడైనా సాధించుకోవాలని చూసిన కాంగ్రెస్‌కు సమాజ్‌వాదీ నేత అఖిలేష్ యాదవ్‌నుంచి సానుకూల స్పందన రాకపోవటం కూడా హరి యాణా షాక్ ఫలితమే. అక్కడ రెండు స్థానాలివ్వాలని ఎస్పీ నిర్ణయించినా అసలు పోటీకి దిగరాదని కాంగ్రెస్ అనుకోవటం ఆ పార్టీ దయనీయ స్థితికి నిదర్శనం. పూలమ్మిన చోటే కట్టెలమ్మడం అంటే ఏమిటో కాంగ్రెస్‌కు అడుగడుగునా అర్థమవుతోంది. అధికారంలో ఉన్నన్నాళ్లూ కన్నూ మిన్నూగానక వ్యవహరిస్తే ఏమవుతుందో ఇప్పటికే చాలాసార్లు రుజువైంది. తనను తాను సరిదిద్దుకోలేని నిస్సహా యత ఆ పార్టీని ఆవరించటంవల్ల మరోసారి అదే భంగపాటు ఎదురైంది. అందుకు ఎవరిని నిందించగలరు? చేసుకున్నవారికి చేసుకున్నంత!

## తెలుగుదేశం పార్టీ సభ్యత్వంనమోదు ను ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ అన్నమయ్య జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు పి.సురేంద్రయాదవ్



కురబలకోట రాయల్ జర్నలిజం :-తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పార్టీ అధ్యక్షులు పల్ల శ్రీనివాస్ యాదవ్ సూచనలమేరకు తెలుగుదేశంపార్టీ సభ్యత్వనమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ అన్నమయ్య జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్రయాదవ్.శనివారం నుండి ప్రారంభమైన తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు ను అంగళ్ళు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రారంభిచిన ఆయన తంబళ్లపల్లి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులకు సభ్యత్వ నమోదు చేసుకోవాల్సిందిగా పిలుపు నిచ్చారు. ఈ సభ్యత్వనము ద్వారా సబ్యులకు 5 లక్షల భీమా సౌకర్యాలను కూడా తెలుగుదేశం పార్టీ కల్పిస్తున్నట్లు ఆయన మీడియా ద్వారా ప్రజలకు తెలిపారు. సభ్యత్వనమోదులో కార్యక్రమంలో కేసీ రామచంద్ర,శాలివాహన అధ్యక్షులు సురేంద్ర,తెట్టు గ్రామ ఉపసర్పంచ్ బొగ్గు భాస్కర్,తంబళ్లపల్లి నియోజకవర్గం సోషల్ మీడియా కో ఆర్డినేటర్ జీవరత్నం,రెడ్డి శేఖర్,రాజు ,ప్రతాప్ లు పాల్గొన్నారు.

## తంబళ్లపల్లెలో రికార్డు స్థాయిలో సభ్యత్వం చేద్దాం: టిడిపి మండల అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి



తంబళ్లపల్లె అక్టోబర్ 26 రాయల్ జర్నలిజం బీ తంబళ్లపల్లె మండలం లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం సమిష్టి కృషితో చేద్దామని మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం తంబళ్లపల్లె టిడిపి ఇంచార్జ్ జయచంద్రారెడ్డి ఆదేశాల మేరకు ఎంపీడీవో కార్యాలయవరణంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి పాలన లో అభివృద్ధి పథకాలు శరవేగంగా జరుగుతున్నాయని ఇందుకు తంబళ్లపల్లె అభివృద్ధికి జయ చంద్రారెడ్డి కృషి అభినందనీయమన్నారు. మండలంలోని సీనియర్ నాయకులు, పార్టీ ప్రతినిధులు, బూత్ కమిటీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో సభ్యత్వ నమోదు విజయవంతం చేయాలన్నారు. నేడు వంద రూపాయలు సభ్యత్వం చేస్తే ఐదు లక్షల బీమా తోబాటు ఆ కుటుంబంలో విద్య, వైద్యం కోసం పార్టీ కట్టుబడి ఉందన్నారు. లక్ష సభ్యత్వం చేస్తే శాశ్వత సభ్యత్వం తో పాటు ఏడాదిలో రెండు మార్లు అధినాయకుడు చంద్రబాబు ను కలిసే అవకాశం ఉందన్నారు. దేశంలో ఏ పార్టీ కార్యకర్తలకు చేయని సహకారం మన పార్టీ చేస్తుందని ప్రతి ఒక్కరు సమిష్టి కృషితో నియోజకవర్గంలోనే మొదటి స్థానంలో నిలిచేలా సభ్యత్వం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా సభ్యత్వ నమోదు యాప్ పై కన్నెమడుగు బాబు సూచనలు చేశారు. కార్యక్రమంలో మహిళా నేత సిద్ధమ్మ, మాజీ జెడ్పిటిసి రామచంద్ర, క్లస్టర్ ఇంచార్జ్ బేరి శ్రీనివాసులు, కన్నె మడుగు బాబు, రాష్ట్ర టిడిపి బీసీ సంఘం నేత తులసీదర్ నాయుడు, పురుషోత్తం, తెలుగు యువత నియోజకవర్గ ఉపాధ్యక్షుడు నరసింహులు, హై స్కూల్ కమిటీ చైర్మన్లు మ్యూజికల్ శివ, వీరాంజనేయులు,తాతిరెడ్డి, మాజీ ఎంపీటీసీ చిన్న రెడ్డప్ప, కన్నెమడుగు సురేంద్ర, యువ నాయకులు జగదీష్, భాస్కర్, ధన శేఖర్, వికలాంగుల సంఘం అధ్యక్షుడు రామాంజులు, ఆదిరెడ్డి, బీసీ నాయకుడు శివరాం, శివ, వెంకటరమణ, రామచంద్రారెడ్డి, వేమారెడ్డి, శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ శంకర, జయరాం రెడ్డి, ఎద్దుల వారి కోట మధుసూదన్, బోడి కింద పల్లి రామలింగారెడ్డి, సిద్ధ లింగారెడ్డి, గట్టుమీద శంకర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆంధ్ర రాష్ట్రం డ్రగ్ మాఫియా వైకాపా పుణ్యమే

- సోషల్ మీడియా హద్దు మీరుతున్నాయి
- బి ఆర్ నాయుడుది మచ్చలేని జీవితం
- టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయ చంద్రారెడ్డి



బి. కొత్తకోట అక్టోబర్ 26 : రాయల్ జర్నలిజం: గత వైకాపా పాలన ఆసాంతం అవినీతి, అరాచకాలు, అక్రమాలు, దౌర్జన్యాలు, అక్రమ కేసులు, భూ దోపిడి తో సాగడమే కాకుండా రాష్ట్రాన్ని డ్రగ్స్ మాఫియా కేంద్రంగా మార్చిన ఘనత జగన్ ప్రభుత్వానికి దక్కిందని తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్రారెడ్డి విమర్శించారు. శనివారం మొలకలచెరువు పార్టీ ప్రధాన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రాన్ని ఐదేళ్లు వైకాపా ఇష్టారాజ్యంగా దోచుకొని అప్పులు పాలు చేసి నిర్వీర్యం చేశారని వీరి అవినీతి, అరాచకాలను టీవీ5 ద్వారా ప్రజలకు అవగాహన కల్పించి చైతన్యపరిచిన బి ఆర్ నాయుడు పై సోషల్ మీడియా హద్దు మీరుతున్నాయని సమాజ శ్రేయస్సు కోసం కృషి చేస్తున్న బి ఆర్ నాయుడు ది మచ్చలేని వ్యక్తిత్వమని కొనియాడారు. ఆయనపై అసత్య ఆరోపణలు చేయడం సమంజసం కాదని నేడు అవినీతి వైకాపా పాలన అంత మొందడానికి ఆయన కీలక పాత్ర పోషించాడని ఈర్ష్యతో ఆయనపై దుష్ప్రచారం తగదని హెచ్చరించారు. నేడు రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమి పాలనలో ప్రజలు స్వేచ్ఛగా జీవించడంతోపాటు వాళ్ళు అభివృద్ధి పథకాలు అమలు చేసి ప్రజల మన్ననలు పొందుతున్నట్లు చెప్పారు. నాటి జగన్ పాలనలో డ్రగ్స్, గంజాయి, కల్తీ మద్యం తో యువత తో పాటు సామాన్య బడుగు బలహీన వర్గాల ప్రజల ప్రాణాలను బలిగొన్న పాపం మూట కట్టుకున్నారని రాబోయే రోజుల్లో వారి పాపానికి పరిహారం చెల్లించక తప్పదు అన్నారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలో సైతం గంజాయి సరఫరాలో వైకాపా నాయకుల హస్తం ఉండి యువతను గంజాయి బానిసలగా మార్చారని తూర్పారబట్టారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలో చంద్రబాబు పాలనలో అభివృద్ధి కోసం ఓ ప్రణాళికబద్ధం గా దూసుకుపోతున్నట్లు చెప్పారు. భవిష్యత్తులో నియోజకవర్గం అన్ని రంగాలుగా అభివృద్ధి చెందడానికి సాయశక్తుల కృషి చేస్తానన్నారు. రాబోయే రోజుల్లో వైకాపా నాయకులు చేసిన మాఫియాలతో పాటు భూ దోపిడీపై న్యాయ విచారణ చేపట్టి వారిని ప్రజల ముందు దోషులుగా నిలబెట్టి వారు ఆక్రమించిన భూములను పేదలకే పంచి పెడతామని వారి ఆటలు తంబళ్లపల్లి నియోజకవర్గంలో సాగవని హెచ్చరించారు. ఈ సమావేశంలో తంబళ్లపల్లె నియోజకవర్గం లోని ఆరు మండలాల తెలుగుదేశం కూటమి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## వలస కొండలో పేకాట రాయుళ్ల అరెస్ట్

బి కొత్తకోట అక్టోబర్ 26 రాయల్ జర్నలిజం బి. కొత్తకోట మండలం యాలగిరి పల్లె సమీపంలోని వలస కొండలో శనివారం సుమారు పదిమంది పేకాట రాయుళ్లు పేకాట ఆడుతుండగా తమకు వచ్చిన సమాచారం మేరకు బి. కొత్తకోట సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజారెడ్డి తన సిబ్బందితో దాడి చేసి పట్టుకున్నారు. పేకాటరాయుళ్ల వద్ద నుండి రూ 15.550 స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. బి. కొత్తకోట మండల పరిధిలో పేకాట తో పాటు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. బి.కొత్తకోట సరిహద్దులో అక్రమ మద్యం తో పాటు పేకాట, గంజాయి స్మగ్లింగ్ పై నిఘా పెంచామని తమ దృష్టికి వస్తే కఠిన శిక్షలు ఎదుర్కోక తప్పదని ఓ ప్రకటనలో విలేకరులకు తెలిపారు.

## పల్లె పండుగ సీసీ రోడ్డు పనులు వేగవంతం



తంబళ్లపల్లె అక్టోబర్ 26 రాయల్ జర్నలిజం :తంబళ్లపల్లె మండలం లో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా తంబళ్లపల్లె మండలంలో మంజూరైన సిసి రోడ్లు పనులు వేగవంతం చేయాలని క్వాలిటీ కంట్రోల్ ఈఈ విజయ్ భాస్కర్ అధికారులకు సూచించారు. శనివారం ఆయన క్వాలిటీ కంట్రోల్ అధికారి ఉమామహేశ్వర్ తో కలిసి తంబళ్లపల్లె పంచాయతీ సిద్ధారెడ్డి గారి పల్లె సీసీ రోడ్డు నిర్మాణ పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమం లో భాగంగా జరిగే సిమెంట్ రోడ్డు పనులు నాణ్యత లోపం లేకుండా చూడాలని పంచాయతీరాజ్ ఏ ఈ హరినాథ్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ శేషాద్రిని ఆదేశించారు. మండలంలో మంజూరైన సిసి రోడ్ల పనులపై ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు శేఖరమ్మ, నాగార్జున, ఫీల్డ్ అసిస్టెంట్లు రమేష్, రెడ్డి రాణి లను అడిగి తెలుసుకున్నారు.

## రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఒంటిమిట్ట ఖండ పద సంచలన్ ఆహ్వానం



రాయల్ జర్నలిజం (ఒంటిమిట్ట) అక్టోబర్ 26:ఒంటిమిట్ట అక్టోబర్ 26: కడప జిల్లా ఒంటిమిట్ట మండల కేంద్రమైన ఒంటిమిట్ట లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో" సంగచ్ఛధ్వం సంవొ మనాంసి జానతామ్ " కలసి అడుగు వేద్దాం కలసి పదం పలుకుదాం కలసి ఆలోచిద్దాం. ప్రియమైన హిందూ బంధువులారా రాష్ట్రీయ స్వయంసేవక సంఘం 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని శత వసంతంలోకి (100 సంవత్సరాలు) అడుగుడుతున్న శుభ సందర్భముగా మన అనంతపురం విభాగ్ లోని అన్ని కండ నగర కేంద్రాలలో పద సంచాలం ( రూట్ మార్చ్) నిర్వహించుకొనుటకు నిర్ణయించారు. కావున ఈ పదసంచాలన్ కార్యక్రమంలో మీరు తప్పక పాల్గొనగలరు. స్వయం సేవకులు అందరూ గణవేష్ సమకూర్చుకొని రూట్ మార్చ్ నందు పాల్గొన్నమన్నారు. హిందూ బంధువులందరూ ఈ పద సంచలనములో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అక్టోబర్ 27వ తేదీ ఆదివారం మూడు గంటలకు ఒంటిమిట్టశ్రీ కోదండ రామాలయందగ్గరకు రావాలన్నారు. శ్రీ కోదండ రామాలయం నుంచి నాగేటి తిప్ప మీదుగా మెయిన్ బజార్ నుండి తిరిగి శ్రీ కోదండ రామాలయం చేరుకుంటుందని, పద సంచలన్ అట్టహాసంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.

## పశు గణనకు సహకరించండి:అంగళ్లు డాక్టర్ సౌజన్య

కురబలకోట రాయల్ జర్నలిజం:-పశు గణనను విజయవంతం చేయాలని అంగళ్లు పశువుల డాక్టర్ సౌజన్య విలేకర్ల కు తెలిపారు. శనివారం ఆమె అంగళ్లు లో విలేకరులతో మాట్లాడుతూ పశు సంపద వ్యవసాయ రంగం లో అతి ముఖ్యమని ఆమె అన్నారు. పశు గణన వలన ఆర్థిక వ్యవస్థలో కీలకమైన పశు సంపద యొక్క పాత్రను నిర్ధారించవచ్చని ఆమె తెలిపారు. పాడి పరిశ్రమ అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన కు పశు గణన దోహద పడుతుందని ఆమె అన్నారు. పశు గణన కు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆమె కోరారు.

## సామాన్యుడికి ఒక న్యాయం బలవంతుడికి ఒక న్యాయమా !: పోతు గుంట రమేష్ నాయుడు



రాయల్ జర్నలిజం (రాజంపేట )అక్టోబర్ 26: రాజంపేట లోని అన్నమయ్య పార్కులోని అన్నమయ్య విగ్రహం వద్ద అన్నమయ్య విగ్రహానికి విజ్ఞాపన పత్రం అందజేసి అనంతరం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ మన ప్రాంతంలో ఉన్నటువంటి అన్నమాచార్య యూనివర్సిటీ కు సంబంధించి మొదటి నుండి వివాదాల మయంగా కొనసాగుతూ వస్తున్నది వారి కళాశాల చెరువు ఆక్రమించుకొని కట్టడం నేడు పారిశ్రామిక అభివృద్ధికి ఇచ్చిన భూములను మ్యానుఫలైట్ చేసి తమ సొంత అవసరాలకు వాడుకోవడం వీటిపైన వివిధ పత్రికల్లో పెద్ద పెద్ద వ్యాసాలు వచ్చినప్పటికీ కూడా అధికారులు సమగ్ర విచారణ జరిపి వారి పైన చర్యలు తీసుకోకపోవడం చాలా దుర్మార్గమైన చర్య . పంచాయతీని వారి ఆధీనంలో పెట్టుకొని గత అనేక సంవత్సరాలుగా కళాశాలకు పన్ను కట్టకుండా ఎగవేసిన చరిత్ర కళాశాల వెనుక వైపున చెరువు బఫర్ జోన్ లో ఉన్న భూములు ను వారు అన్యక్రాంతం చేశారు. ఇది సామాన్యుడికి ఒక న్యాయం బలవంతుడు/ ధనవంతుడికి ఒక న్యాయమా రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తున్నట్టు ఉంది వెంటనే దీనిపైన స్పందించి సమగ్ర విచారణ జరిపి వారి పైన చర్యలు తీసుకోవాలని బిజెపి డిమాండ్ చేస్తుంది. అలాగే కళాశాల ప్రాంగణంలో గంజాయి విచ్చలవిడిగా పెరిగిపోయి విద్యార్థులు తరచూ గొడవలు పడుతున్నారని అలాగే కళాశాలలో గతంలో అనేక మంది విద్యార్థులు బలవన్మరణ ఆత్మహత్య పొందిన సందర్భాలు కూడా మనం చూసామని ఇటువంటి అన్ని కూడా జరగకుండా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని బిజెపి డిమాండ్ చేస్తుంది. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్న మా పెత్తనమే జరుగుతుందని వారి ఆగడాలకు హద్దుపద్దు లేకుండా పోయిందని వాటన్నిటికీ కూడా అధికారులు వత్తాసు పలుకుతున్నారని వీటన్నిటి పైన సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోకపోతే రాబోయే రోజుల్లో రాష్ట్రస్థాయిలో జాతీయ స్థాయిలో అధికారుల దృష్టికి బిజెపి తీసుకుపోతుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి పాపయ్య బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి వివి రమణ బిజెపి పట్టణ కార్యదర్శి పెనుగొండ రమణ బీజేవైఎం మండల అధ్యక్షులు పత్తిపాటి నవీన్ కుమార్ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి సూర్యచంద్ర బిజెపి పార్లమెంట్ నాయకులు తోట నగేష్ బిజెపి నాయకులు రమణారెడ్డి సుబ్రహ్మణ్యం నాయుడు తదితరులు పాల్గొన్నారు

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM
27 SUNDAY OCTOBER 2024
ఆదివారం 27 అక్టోబర్ 2024


# నూతన వధూవరులను ఆశీర్వదించిన నిసార్ అహ్మద్



రామసముద్రం అక్టోబర్ 26 రాయల్ జర్నలిజం: రామసముద్రం మండలంలో దీన్ని పల్లె సమీపంలో గౌతమరాయ స్వామి మొరకొండ కళ్యాణ మండపంలో రామసముద్రం పంచాయతీ గాజుల నగరానికి చెందిన వైసిపి కార్యకర్త గంగాధర కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరుని ఆశీర్వదించిన ప్రత్యూష వెడ్స్ భాస్కర ఆశీస్సులు అందించిన మదనపల్లి నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ నిసార్ అహ్మద్. ఆయనతోపాటు నాయకులు భాస్కర్ గౌడ్,ప్రకాష్,గంగాధర,మాల మహానాడు మండల ఉపాధ్యక్షుడు మెకానిక్ వెంకటేష్,వెంకటరమణ, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రుషికొండ ప్యాలెస్‌ను అలా వాడుకోనున్న కూటమి సర్కార్!



అమరావతి : రుషికొండ భవనాలను సినిమా షూటింగ్ ల కోసం వినియోగించనున్నారా? షూటింగులకు అనువైన ప్రాంతాలుగా గుర్తించారా? అలా చేస్తే ఎటువంటి ఇబ్బందులు ఉండవా?అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. వైసిపి హయాంలో 500 కోట్ల రూపాయలతో రుషికొండపై సువిశాలమైన భవనాలు నిర్మించిన సంగతి తెలిసిందే. పర్యాటక, పర్యావరణ నిబంధనలకు వ్యతిరేకంగా అక్కడ భవనాలు నిర్మించారన్నది వైసీపీ ప్రభుత్వం పై వచ్చిన ఆరోపణ. అయినా సరే జగన్ లెక్క చేయకుండా అక్కడ భవనాలను నిర్మించారు. రెండోసారి అధికారంలోకి వస్తే అక్కడ నుంచి పాలన చేస్తానని చెప్పుకొచ్చారు. దీంతో అది ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం కోసం కట్టిన భవనాలు అని.. వివిధ విభాగాధిపతులు అక్కడ ఉంటారని అప్పట్లో ప్రచారం జరిగింది. అప్పట్లో వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీ సైతం.. సీఎం క్యాంప్ ఆఫీసునకు అనువైన భవనాలుగా గుర్తించింది. అదే సమయంలో మంత్రుల కార్యాలయాల కోసం భవనాల అన్వేషణ కూడా జరిగింది. దీంతో అది సీఎం క్యాంప్ ఆఫీస్ కోసం కట్టిన భవనమేనని నిర్ధారణ అయ్యింది. అయితే ఇంతలో ప్రభుత్వం మారడం.. కూటమి అధికారంలోకి రావడం జరిగిపోయింది. దీంతో ఇక్కడ సువిశాల భవనాలు, వాటిలో ఖరీదైన నిర్మాణాలు వెలుగులోకి వచ్చాయి. అయితే ఈ భవనాలను కూటమి ప్రభుత్వం ఎలా వినియోగించుకుంటుంది? అన్నది హాట్ టాపిక్ గా మారింది. అయితే తాజాగా జరిగిన పరిస్థితులు చూస్తుంటే సినీ రంగం విస్తరణకు కూటమి ప్రభుత్వం శరవేగంగా ఆలోచనలు చేస్తోంది. ఈ తరుణంలో రుషికొండ భవనాలను సినిమా షూటింగ్ స్పాట్లుగా వాడుకుంటారని తెలుస్తోంది.


### పవన్ పరిశీలన

ఇటీవల రిషికొండ భవనాలను డిప్యూటీ సీఎం పవన్ పరిశీలించారు. విపక్షంలో ఉన్నప్పుడు ఇదే భవనాల పరిశీలనకు పవన్ వచ్చారు. కానీ అప్పట్లో వైసీపీ ప్రభుత్వం అడ్డుకుంది. ఇప్పుడు డిప్యూటీ సీఎం హోదాలో క్షుణ్ణంగా పరిశీలించారు పవన్ కళ్యాణ్. మరోవైపు విశాఖలో సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ సమీక్షించారు. ఏపీకి తెలుగు చిత్ర పరిశ్రమ తరలిరావాలని కోరారు. ఏపీలో చాలా రకాల సినిమా షూటింగ్ స్పాట్లు ఉన్నాయని గుర్తు చేశారు. నేరుగా దర్శక నిర్మాతలతో మంత్రి ఫోన్లో మాట్లాడినట్లు తెలుస్తోంది. అయితే అది రుషికొండ భవనాల కోసమేనని సమాచారం. వాటిని సినిమా షూటింగ్ స్పాట్లుగా వాడుకోవాలని సూచించినట్లు కూడా ప్రచారం జరుగుతోంది.

### విశాఖ షూటింగ్ స్పాట్స్

ఇప్పటికే విశాఖ నగరంలో సినిమాల చిత్రీకరణ జరుగుతోంది. మరోవైపు రామానాయుడు స్టూడియో సైతం ఉంది. ఎన్నెన్నో స్పాట్లు కూడా ఉన్నాయి. రిషికొండ భవనాలను అదే మాదిరిగా వినియోగిస్తే సినిమా చిత్రీకరణ పెరిగే అవకాశం ఉంది. అందుకే మంత్రి కందుల దుర్గేష్ సమీక్షలు జరపడం, పవన్ కళ్యాణ్ సైతం ఆ భవనాలను పరిశీలించడంతో.. ఈ అనుమానాలన్నీ నిజమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. మొత్తానికి అయితే రుషికొండ భవనాలను కూటమి ప్రభుత్వం ఎలా వాడుకుంటుందోనన్న చర్చ జరిగింది చివరకు చిత్ర పరిశ్రమ విస్తరణ కోసం అని తేలడంతో అంతా ఊపిరి పీల్చుకుంటున్నారు. అదే జరిగితే విశాఖ కేంద్రంగా తెలుగు సినీ పరిశ్రమ విస్తరణకు అవకాశం కలిగినట్టే.

# డిసెంబర్ 1 నుంచి ఏపీ రిజిస్ట్రేషన్ల సవరణ




అమరావతి :రాష్ట్ర ప్రభుత్వం డిసెంబరు 1 నుంచి ఆస్తుల క్రయ, విక్రయాల రిజిస్ట్రేషన్ విలువలను పెంచాలని సూత్రప్రాయంగా నిర్ణయించింది. సీఎం చంద్రబాబునాయుడు ఆమోదంతో ఈ అంశంపై త్వరలో అధికారిక ప్రకటన వెలువడనుంది.వైకాపా ప్రభుత్వం చేపట్టిన అసమర్థ పాలన కారణంగా కొన్నిచోట్ల రిజిస్ట్రేషన్ విలువలు బహిరంగ మార్కెట్ ద్రవ్య విలువల కంటే ఎక్కువగా ఉన్నాయి, దీని ఫలితంగా స్థిరాస్తి రంగంలో స్తబ్ధత నెలకొంది.ఈ సమస్యలను పరిష్కరించేందుకు, స్థానిక అభివృద్ధి మరియు ఇతర అంశాల ఆధారంగా కొత్త విలువలను ప్రభుత్వం ఖరారు చేయనుంది. జిల్లాలో సంయుక్త కలెక్టర్ స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసి, రెండు నెలల కంటే ఎక్కువ కాలంగా రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖ కసరత్తు చేస్తోంది. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, రెవెన్యూమంత్రి అనగాని సత్యప్రసాద్ శుక్రవారం సచివాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి, విలువల సవరణ కసరత్తు పురోగతిని సమీక్షించారు. విలువల పెంపు మరియు తగ్గింపు సంబంధిత ప్రతిపాదనలు సిద్ధం అవుతున్నాయి, తద్వారా ఏయే ప్రాంతాల్లో ఈ మార్పులు జరగాలనేదానిపై చర్చ జరుగుతోంది.

**రిజిస్ట్రేషన్ విలువల పెంపు:**రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ విలువలను కనిష్ఠంగా 10% నుండి గరిష్ఠంగా 20% వరకు పెంచే అవకాశం ఉంది. ప్రస్తుతం అమల్లో ఉన్న విలువలు వాస్తవికతకు దూరంగా ఉంటే, వాటిని తగ్గించనున్నామని అధికారులు తెలిపారు. 'కారిడార్ గ్రోత్, జాతీయ రహదారులు, ఇతర అభివృద్ధి అంశాల ఆధారంగా విలువలను ఖరారుచేస్తాం' అని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు.ప్రత్యేక కమిటీలు ఆయా ప్రాంతాల్లోని సర్వే నంబర్లు, దస్తావేజుల రిజిస్ట్రేషన్ వంటి వివరాలను పరిశీలిస్తున్నాయి. గత ప్రభుత్వంలో జరిగిన విధానాలను దృష్టిలో ఉంచుకుని, కొత్త మార్పులు క్షేత్రస్థాయి పరిస్థితులకు అనుగుణంగా ఉంటాయని ఆయన చెప్పారు.2023-24 ఆర్థిక సంవత్సరంలో దస్తావేజుల రిజిస్ట్రేషన్ ద్వారా రూ.10,005 కోట్ల ఆదాయం అందింది, ఈ ఆర్థిక సంవత్సరంలో అక్టోబరు 24 వరకు రూ.5,235.31 కోట్ల ఆదాయం నమోదైంది.ప్రస్తుతం, రాష్ట్రంలోని కొన్ని గ్రామాల్లో మాత్రమే రీ-సర్వే పూర్తయింది, మిగతా గ్రామాల్లో సర్వే నంబర్ల ఆధారంగా రిజిస్ట్రేషన్లు కొనసాగుతున్నాయి. సచివాలయంలో జరిగిన మంత్రుల సమావేశంలో ఆర్థిక శాఖ అధికారులు, రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సిసోదియా మరియు రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ ఐజీ శేషగిరిబాబు పాల్గొన్నారు. రెండు వారాల్లో మరో అధికారిక సమావేశం జరగనుంది, ఇందులో విలువల పెంపుపై పూర్తి స్పష్టత ఇవ్వబడతుందని అధికారులు తెలిపారు.

**స్టాంపు పేపర్ల కొరత లేకుండా:**రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు, “గతంలో లాగే, సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్టాంపు పేపర్లు అందుబాటులోకి తెస్తున్నాం. ఈ-స్టాంపింగ్ తో పాటు, స్టాంపు పేపర్ల ద్వారా కూడా రిజిస్ట్రేషన్లు కొనసాగిస్తాం.” ప్రస్తుతం, రూ.50, రూ.100 విలువ కలిగిన పదేసి లక్షల స్టాంపు పేపర్ల చొప్పున సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలకు పంపుతున్నామన్నారు. ఈ కార్యాలయాల నిర్వహణలో క్రయ మరియు విక్రయదారుల సౌకర్యార్థం అనేక సంస్కరణలు తీసుకురావాలని కృషి చేస్తున్నట్లు మంత్రి వివరించారు.కాగా, కాగితరహిత పాలనను ఆవిష్కరించడానికి, స్లాట్ బుకింగ్ ద్వారా రిజిస్ట్రేషన్ విధానాన్ని ప్రవేశపెట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇప్పటికే, సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల్లో బ్రిటిష్ పోకడలకు స్వస్తి పలికించి, ఎర్రబల్లలను తొలగించామని చెప్పారు. మరిన్ని మార్పులకు సంబంధించి సమాలోచనలు కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు.

# రష్యా ఆస్తుల లాభాలతో.. ఉక్రెయిన్‌కు భారీగా రుణాలు



న్యూఢిల్లీ : రష్యా- ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో కీవ్‌లో కార్యకలాపాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈనేపథ్యంలో ఉక్రెయిన్ పునర్నిర్మానానికి జీ7 దేశాల నాయకులు అండగా నిలిచారు.ఇందులోభాగంగా ఆ దేశానికి సుమారు 50 బిలియన్ డాలర్ల (భారత కరెన్సీ ప్రకారం రూ.420 కోట్లకు పైనే) రుణం అందించేందుకు నిర్ణయించుకున్నారు. ఈమేరకు ఓ ప్రకటనను విడుదల చేశారు.ఇటీవల వాషింగ్టన్‌లో అంతర్జాతీయ ద్రవ్యనిధి, ప్రపంచబ్యాంకు నిర్వహించిన సమావేశాల్లో జీ7 దేశాల నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశాల్లో ఉక్రెయిన్ పునర్నిర్మాణానికి ఆర్థిక రుణం అందించాలని నిర్ణయించుకున్నట్లు ప్రకటించారు. 'ఉక్రెయిన్ ఆర్థిక, సైనిక, పునర్నిర్మాణ సాయానికి మద్దతు ఇచ్చేందుకు రుణ ఆదాయాన్ని అందించాలని నిర్ణయించాం. ఉక్రెయిన్‌కు అవసరమైన మద్దతును అందించేందుకు ఎప్పుడు ముందుటాం. మాస్కో తన యుద్ధాన్ని ముగించి.. ఉక్రెయిన్‌కు జరిగిన నష్టాన్ని చెల్లించాలి' అని జీ7 దేశాల నాయకులు పేర్కొన్నారు. ఉక్రెయిన్‌పై దాడి ప్రారంభించిన వెంటనే తమ దేశాల్లో ఉన్న రష్యాకు చెందిన ఆస్తులను అగ్రరాజ్యాలు అధీనంలోకి తీసుకొన్నాయి. ఈ నేపథ్యంలో వాటిపై వచ్చిన లాభాలను ఉక్రెయిన్‌కు రుణంగా అందించనున్నట్లు తెలిపారు. మరోవైపు ఈ ఏడాది చివరికి ఈ నిధుల పంపిణీని ప్రారంభించాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఈ నిధుల పంపిణీ ఎలా అందించాలనే దానిపై ఏకాభిప్రాయానికి వచ్చినట్లు వెల్లడించారు.ఇక, ఉక్రెయిన్‌కు అందించే 50 బిలియన్ డాలర్లలో 20 బిలియన్ డాలర్లు అమెరికా నుంచి అందించనున్నట్లు ఇటీవల అధ్యక్షుడు జోబైడెన్ పేర్కొన్నారు. మిగిలిన 30 బిలియన్ డాలర్ల రుణాలు ఐరోపా, యూకే, కెనడా, జపాన్‌తో సహా జీ7 భాగస్వామ్య దేశాల నుంచి అందుతాయి.

# ఉపాధ్యాయులకు గుడ్‌న్యూస్.. 9 సంవత్సరాల తర్వాత వీరికి ప్రమోషన్లు!



అమరావతి :ఆంధ్రప్రదేశ్‌లోని పురపాలక ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించేందుకు పాఠశాల విద్యాశాఖ కసరత్తు చేస్తోంది. పురపాలక స్కూళ్ల నిర్వహణ బాధ్యతను 2022 జూన్‌లో ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖకు అప్పగించింది.ఈ విభాగంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు 2017 నుంచి ప్రమోషన్లు కల్పించలేదు. పంచాయతీ రాజ్, ప్రభుత్వ విభాగంలోని ఉపాధ్యాయులకు సర్దుబాటు పేరుతో ప్రమోషన్లు ఇచ్చారు. కానీ.. పురపాలక టీచర్లకు మాత్రం కల్పించలేదు. వీరి సర్వీసు నిబంధన వేరుగా ఉండటంతో సాధ్యం కాలేదని అధికారులు చెబుతున్నారు.అటు ఒక శాఖ నుంచి మరో శాఖకు రావడంతో తమను పట్టించుకోవడం లేదని పురపాలక ఉపాధ్యాయులు వాపోతున్నారు. ఉపాధ్యాయుల సర్దుబాటుకు పంచాయతీ రాజ్, ప్రభుత్వ పాఠశాలల్లో జీవో నంబర్ 117ను అమలు చేశారు. పురపాలక స్కూళ్లలో మాత్రం అనధికారికంగా అమలు చేశారు. దీంతో ప్రమోషన్లు లేక పురపాలక ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోతున్నారు. వీరికి ప్రత్యేకంగా ఎంఈవో, డీఈవో, డైరెక్టర్ వంటి వ్యవస్థ లేదు. పంచాయతీ రాజ్, ప్రభుత్వ విభాగంలోని అధికారులే వీరిని పర్యవేక్షిస్తున్నారు.పదోన్నతుల్లో మెరిట్, రిజర్వేషన్లు పాటించాలని పురపాలక ఉపాధ్యాయులు కోరుతున్నారు. పురపాలక స్కూళ్లలో ప్రవేశాలు ఎక్కువగా ఉన్నాయి. అదే సమయంలో టీచర్ల కొరత కూడా ఉంది. ఇటీవల సర్దుబాటు చేసినప్పుడు ఇతర స్కూళ్ల టీచర్లను ఈ పాఠశాలలకు పంపించారు. ఈ నేపథ్యంలో.. తమకు ప్రమోషన్లు కల్పించాలని పురపాలక ఉపాధ్యాయులు డిమాండ్ చేస్తున్నారు. దీంతో పాఠశాల విద్యాశాఖ చర్యలు ప్రారంభించింది. ప్రభుత్వంతో మాట్లాడి.. పదోన్నతులు కల్పిస్తామని ఉపాధ్యాయ సంఘాలకు అధికారులు హామీ ఇచ్చారు.

### 21 మంది బదిలీ..

ఆంధ్రప్రదేశ్‌లో భారీగా విద్యా శాఖ అధికారులు బదిలీ అయ్యారు. 21 జిల్లాలకు సంబంధించి విద్యా శాఖ అధికారులను బదిలీ చేస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం ఉత్వర్వులు జారీ చేసింది. మరోవైపు ఉపాధ్యాయ బదిలీలు ప్రక్రియ నిలిచిపోయింది. వైసీపీ ప్రభుత్వం చేపట్టిన ఉపాధ్యాయ బదిలీలను నిలిపివేసిన కూటమి ప్రభుత్వం.. ఇంకా ఆ ప్రక్రియను చేపట్టలేదు. ఉపాధ్యాయ బదిలీలపై రాష్ట్ర ప్రభుత్వం అడుగు కూడా ముందుకు వేయలేదు. దీంతో ఉపాధ్యాయ సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఉపాధ్యాయ బదిలీలను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాయి.

# విజయవంతంగా భూమిని చేరిన స్పేస్‌ఎక్స్ క్రూ-8



మెక్సికో సిటీ : నాసా యొక్క స్పేస్‌ఎక్స్ క్రూ-8 విజయవంతంగా భూమికి తిరిగి వచ్చింది. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరుకున్న 233 రోజుల తర్వాత నలుగురు సభ్యుల మిషన్ బృందం స్పేస్‌ఎక్స్ యొక్క ఎండీవర్ ప్రోబ్‌లో దిగింది.నాసా వ్యోమగాములు మైఖేల్ బారెట్, మాథ్యూ డొమినిక్ మరియు జీనెట్ ఎప్స్ మరియు రష్యన్ యాత్రికుడు అలెగ్జాండర్ గ్రెబెంకిన్ మార్చిలో క్రూ డ్రాగన్ ఎండీవర్‌లో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరుకున్నారు. మొదట ఆగస్ట్‌లో ప్రయాణికులు తిరిగి వస్తారని నాసా తెలిపింది. కానీ సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్‌లను మోసుకెళ్లే బోయింగ్ స్టార్‌లైనర్ అంతరిక్ష నౌకలో లోపం కారణంగా అది ఆలస్యమైంది. స్టేషన్‌కు అదనపు సిబ్బంది మద్దతు అవసరం కావడమే దీనికి కారణం. అక్టోబర్ 7న తిరిగి రావాలని నిర్ణయించుకున్నారు. కానీ మిల్టన్ తుఫాను వల్ల అది కూడా వాయిదా పడింది.అంతరిక్ష నౌక బుధవారం సాయంత్రం అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం నుంచి విడిపోయి శుక్రవారం తెల్లవారుజామున 3:30 గంటలకు భూమిపైకి చేరింది. ఆరోగ్యం, మెటీరియల్ సైన్స్ మరియు వ్యవసాయం వంటి వివిధ రంగాలలో 200 కంటే ఎక్కువ ముఖ్యమైన శాస్త్రీయ పరిశోధనలు నిర్వహించిన తర్వాత మిషన్ బృందం తిరిగి వచ్చింది. ఈ మిషన్ దీర్ఘకాలిక అంతరిక్ష యాత్రలకు అవసరమైన జ్ఞానాన్ని అభివృద్ధి చేయడంలో సహాయపడిందని నాసా తెలిపింది.సునీతా విలియమ్స్ మరియు బుచ్ విల్మోర్ భూమికి తిరిగి రావడానికి స్పేస్‌ఎక్స్ యొక్క క్రూ-9 డ్రాగన్ ప్రోబ్ అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరుకుంది. నిక్ హేగ్ మరియు అలెగ్జాండర్ గోర్బునోవ్‌లతో కూడిన అంతరిక్ష కేంద్రంతో అంతరిక్ష నౌక విజయవంతంగా డాక్ చేయబడింది. ఫిబ్రవరి 2025లో భూమికి తిరిగి రావాలనేది ప్రణాళిక.

# క్లాప్ డ్రైవర్ల సమస్యల పోరాటం ఉధృతం

కాకినాడ,, అక్టోబర్ 26: కాకినాడ నగర పరిధిలో పనిచేస్తున్న క్లాప్ వాహన డ్రైవర్ల మూడు నెలల బకాయి జీతాలు చెల్లించాలని కోరుతూ శనివారం మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు కాకినాడ జిల్లా అధ్యక్షులు దువ్వా శేష బాబ్జి, సిఐటియు నగర కన్వీనర్ మలకా వెంకటరమణ, కో కన్వీనర్ పలివెల వీరబాబులు మాట్లాడుతూ నగరంలో తడి చెత్త, పొడి చెత్త సేకరణ చేసే వాహనాలు రెండు రోజుల నుంచి ఆగిపోయినా మున్సిపల్ అధికారులు నుంచి ఏ విధమైన స్పందన లేదన్నారు.

# నూతన డీఈఓకు శుభాకాంక్షలు




రాయల్, జర్నలిజం, రాయచోటి, అక్టోబర్ 26 :అన్నమయ్య జిల్లా విద్యాశాఖాధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కాటాబత్తిన సుబ్రహ్మణ్యం గారికి పూలబొకేతో, దుశ్యాలువతో స్వాగతం పలుకుతున్న నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర బాధ్యులు కొండూరు శ్రీనివాసరాజు, మడితాటి నరసింహారెడ్డి, అన్నమయ్య జిల్లా నాయకులు నల్లమల రామాంజులు, రెడ్డన్న, కులశేఖర్ రెడ్డి, మురళీమోహన్ రాజు, వెంకటరామరాజు, ఆర్ వెంకట్రామ రాజు, రాజేంద్రప్రసాద్, రామానాయుడు,తోఫిక్, నాగరాజా షఫీ, నాగభూషణం, ఖదీర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా డీఈవోగా బాధ్యతలు చేపట్టిన కాటాబత్తిన సుబ్రహ్మణ్యం



రాయల్,.జర్నలిజం, రాయచోటి అక్టోబర్ 26 :అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారిగా కాటాబత్తినా సుబ్రమణ్యం శనివారం బాధ్యతలు చేపట్టారు.చిత్తూరు జిల్లా కార్వేటినగరం డైట్ కళాశాలలో సీనియర్ అధ్యాపకులుగా పనిచేస్తున్న సుబ్రహ్మణ్యం పదోన్నతిపై అన్నమయ్య జిల్లావిద్యాశాఖాధికారిగా నియమితులయ్యారు.ఈ మేరకు ఆయన శనివారం అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో డీఎస్ఈఓ గా బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పాఠశాలల్లో గుణాత్మక విద్య సాధన లక్ష్యంగా పనిచేస్తామన్నారు.రాబోవు పదవ తరగతి పరీక్షా ఫలితాలలో అత్యుత్తమ ఫలితాలు సాధించడం ద్వారా రాష్ట్ర స్థాయిలో అన్నమయ్య జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తె స్తామన్నారు.అలాగే ఉపాధ్యాయులు కూడా సమయపాలన పాటిస్తూ గ్రామీణ,పట్టణ ప్రాంతాలలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభివృద్ధికి విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా బోధన ఉండాలన్నారు.అలాగే ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులు,ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేయాలని ఆయన సూచించారు.

# పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్బంగా విద్యార్థులకు పోలీస్ విధులపై అవగాహన కల్పించిన ఎస్సై వెంకటసుబ్బయ్య




రామసముద్రం.అక్టోబర్ 26 రాయల్ జర్నలిజం. రామసముద్రం మండల కేంద్రం లో పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు సందర్భంగా పోలీస్ స్టేషన్ లో ఎస్సై వెంకటసుబ్బయ్య ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు చట్టలపై అవగాహన కల్పించారు. పోలీస్ లు వినియోగించే ఆయుధాలు గురించి క్లుప్తంగా విద్యార్థులకు వివరించారు.ఎస్సై విద్యార్థులతో మాట్లాడుతూ ఇప్పటి నుంచే మీరు క్రమశిక్షణ తో మెలగాలని చెడు అలవాట్లజోలికి వెళ్ళరాద ని మొబైల్ గేమ్ లు ఆడరాదని బాగా చదువు కుని మంచి విద్యా వంతు లుగా ఎదగాలన్నారు. ఉన్నత మైన శిఖారాలకు చేరుకోవాలన్నారు. మీ గురువులకు, మీతల్లి దండ్రులకు మీ గ్రామానికి మండలానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. ఈకార్యక్రమం లో ఎస్సై వెంకటసుబ్బయ్య, ఎచ్ ఎం చిట్టిబాబు, ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహం ప్రక్కన ఆక్రమణలు తొలగించాలి



భట్టిప్రోలు, అక్టోబర్ 26 (రాయల్ జర్నలిజం): అంబేద్కర్ విగ్రహం ప్రక్కనే అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిన దుకాణాన్ని తొలగించాలని కోరుతూ భట్టిప్రోలు పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు నమోదయింది. శనివారం ఈ మేరకు దళిత రాజ్యం వ్యవస్థాపక అధ్యక్షుడు జాలాది ఇస్సాకు (బుజ్జి) ఫిర్యాదును స్టేషన్లో అందజేశారు. అనంతరం ఇస్సాకు మాట్లాడుతూ తాను దళిత రాజ్యం పేరిట సంఘాన్ని స్థాపించి దళిత ప్రజల సేవకు కృషి చేస్తానన్నారు. ఈ క్రమంలో భట్టిప్రోలు మార్కెట్ యార్డు వద్ద అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు దాతల నుండి సహాయ సహకారాలను అందిపుచ్చుకొని ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. విగ్రహం ప్రక్కనే దళిత రాజ్యం కార్యకలాపాల నిర్వహణకు కార్యాలయ భవనాన్ని (కమ్యూనిటీ హాల్) నిర్మించేందుకు కృషి చేస్తున్నామన్నారు. గతంలో దళిత రాజ్యం సంఘంలో సభ్యుడుగా ఉన్న పేర్లి మోజెస్ ఆ స్థలంలో అక్రమంగా దుకాణాన్ని ఏర్పాటు చేసుకోవడమే కాకుండా ఆ స్థలంలో గుట్కాలు, సిగరెట్లు మరియు మద్యం తాగే వారికి సౌకర్యవంతమైన పదార్థాలను విక్రయిస్తూ ఆ ప్రాంతాన్ని కలుషితం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కూడా మోజేసు ఇటువంటి కార్యకలాపాలు నిర్వహించి ఉండటం వలన అతనిని తమ సంఘం నుండి తొలగించినట్లు ఇస్సాకు తెలిపారు. కావున తమ సంఘం నందు ఎటువంటి సభ్యత్వం లేని మోజేసు చేస్తున్న అసాంఘిక కార్యకలాపాల పట్ల తగు చర్యలు తీసుకొని ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయించి అంబేద్కర్ గౌరవ ప్రతిష్టకు భంగం వాటిల్లకుండా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా దళిత రాజ్యం కమిటీలో నూతన కార్యవర్గ సభ్యుడుగా భట్టిప్రోలు గ్రామానికి చెందిన పీజీ అరుణ్ శాస్త్రిని ఎంపిక చేసుకున్నట్లు ఇస్సాకు తెలిపారు. ఇకపై దళిత రాజ్యం కార్యక్రమాలను అరుణ శాస్త్రి ఆధ్వర్యంలో వేమూరు నియోజకవర్గం లో నిర్వహిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కంభం సురేష్, పెనుమాక రత్నబాబు, నాగేశ్వరరావు. తలతోటి సందీప్ తదితరులు ఉన్నారు.

# జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాలతో పల్లెనిద్ర



బాపట్ల ,అక్టోబర్ 26 (రాయల్ జర్నలిజం) జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు శుక్రవారం రాత్రి జిల్లా పోలీస్ అధికారులు "పల్లెనిద్ర" కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీస్ అధికారులు వారి పరిధిలోని గ్రామాలలో రాత్రి బస చేసి గ్రామంలోని ప్రజలతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. హాగ్రామంలోని సమస్యల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న నేరాల గురించి, సైబర్ నేరాలు జరుగుతున్న తీరును గురించి ప్రజలకు వివరించి వాటి బారిన పడకుండా ప్రజలు ఏ విధంగా అప్రమత్తంగా వ్యవహరించాలో అవగాహన కల్పించారు.హాఅడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ వేటపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని సిద్దార్ కాలనీ లో "పల్లెనిద్ర" కార్యక్రమాన్ని నిర్వహించినారు. హాకాలనీలోని ప్రజలతో ప్రత్యేకంగా సమావేశమైనారు. స్థానికంగా జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలు, వివాదాలు, సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో కాలనీలో నివాసముంటున్న మహిళలు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు. మహిళలను ఉద్దేశించి అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ హాఏదైనా సమస్య ఎదురైతే మహిళలు పోలీస్ స్టేషన్ కు వచ్చి చెప్పుకోవాలంటే ఇబ్బందిగా భావిస్తారన్నారు. అందువలన మహిళల యొక్క సమస్యలను తెలుసుకోవడానికి పల్లెనిద్ర కార్యక్రమం ద్వారా మీ మధ్యకు రావడం జరిగిందన్నారు. స్థానికంగా, వ్యక్తిగతంగా మీకు ఉన్న సమస్యలను మా దృష్టికి తీసుకుని వస్తే వాటిని పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబర్ హానేరాల గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. అసాంఘిక చట్టవ్యతిరేక కార్యకలాపాల గురించిన సమాచారం తెలిస్తే స్థానిక పోలీస్ అధికారులకు హా(లేదా) డయల్ 100, 112 నంబర్లకు కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా వుంచబడతాయని హాతెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ తో పాటు చీరాల రూరల్ సిఐ పి.శేషగిరిరావు, అడ్మిన్



ఆర్.ఐ మౌలుద్దీన్, వేటపాలెం ఎస్సై ఎమ్.వెంకటేశ్వర్లు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.పల్లెనిద్ర" కార్యక్రమాన్ని ఈపురుపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని పెర్లవారిపాలెం గ్రామంలో ఏఆర్ డీఎస్పీ చంద్రమోహన్ నిర్వహించారు. ఈపురుపాలెం ఎస్సై శివకుమార్ గ్రామంలోని ప్రజలు పాల్గొన్నారు. కర్లపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని చినపులుగు వారి పాలెం గ్రామంలో బాపట్ల డిఎస్పి జి.రామాంజనేయులు నిర్వహించారు. బాపట్ల రూరల్ సర్కిల్ సిఐ హరికృష్ణ కర్లపాలెం ఎస్సై రవీంద్రాలు పాల్గొన్నారు. భట్టిప్రోలు గ్రామంలో రేపల్లె డిఎస్పి శ్రీనివాసరావు హానిర్వహించారు. వేమూరు సిఐ ఆంజనేయులు భట్టిప్రోలు ఎస్సై శివయ్యలు పాల్గొన్నారు.

# అఖిలభారత రెడ్ల ఐక్య వేదిక ఆత్మీయ సమ్మేళనం




బాపట్ల అక్టోబర్ 26 ( రాయల్ జర్నలిజం) అఖిల భారత రెడ్ల ఐక్య వేదిక ఆధ్వర్యంలో నేడు బాపట్ల పట్టణంలోని ఎమ్మెస్సార్ ఫంక్షన్ హాల్ లో ఉదయం 10 గంటల నుంచి నిర్వహించే రెడ్ల ఆత్మీయ సమావేశానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి రెడ్డి సోదరులందరూ తరలివచ్చి సమావేశాన్ని విజయవంతం చేయాలని అఖిల భారత రెడ్ల ఐక్య వేదిక సభ్యులు తెలిపారు. సమావేశంలో రాష్ట్రంలోని రెడ్లు ఎదుర్కొంటున్న సమస్యలు, సమాజంలో ని రెడ్లు ఆర్థికంగా ఉపాధి పరంగా అభివృద్ధి కావలసిన ఆవశ్యకత గురించి చర్చించి రెడ్ల సంక్షేమం కొరకు నిర్ణయాలుహా తీసుకోవడం జరుగుతుందన్నారు. బాపట్ల ఎమ్మెస్సార్ ఫంక్షన్ హాల్ లో నేడు జరగబోయే రెడ్ల ఆత్మీయ సమావేశానికి రెడ్లందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సభ్యులు కోరారు. నేడు జరగబోయే సమావేశం లో అఖిలభారత రెడ్ల ఐక్య వేదిక కన్వీనర్ పట్నంహా సురేంద్ర రెడ్డి, కో కన్వీనర్ దొరక చర్ల భరత్ రెడ్డి, సభ్యులు బండి దామోదర్ రెడ్డి, జానకి రామిరెడ్డి, కంబాల చేనుహా జితేంద్ర రెడ్డి లు పాల్గొంటారని అఖిల భారత రెడ్ల ఐక్య వేదిక సభ్యులు తెలిపారు.

# కార్యకర్తలకు అండగా తెలుగుదేశం

- సభ్యత్వ నమోదును ప్రారంభించిన ఎమ్మెల్యే ఏలూరి
- రూ. లక్ష తో శాశ్వత సభ్యత్వం తీసుకున్న ఎమ్మెల్యే
- రూ.100 సభ్యత్వంతో కార్యకర్త తో పాటు కుటుంబానికి భరోసా
- ప్రతి తెలుగుదేశం కుటుంబానికి భద్రత
- ప్రమాద బీమా ని 2 లక్షల నుంచి 5 లక్షలకు పెంపు
- తెలుగుదేశం పార్టీతోనే కార్యకర్తలకు సంక్షేమం : ఎమ్మెల్యే ఏలూరి

మార్టూరు,అక్టోబర్ 26 (రాయల్ జర్నలిజం) తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు సభ్యత్వం కొండంత భరోసా అని, కార్యకర్తలకు సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ 2024-26 సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. తొలుత ఎమ్మెల్యే ఏలూరి రూ. లక్ష చెల్లించి శాశ్వత సభ్యత్వాన్ని తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా సభ్యత్వ నమోదును ప్రతిష్టాత్మంగా చేపట్టాలని ఆయన సూచించారు. ప్రతి ఒక్కరూ సభ్యత్వాన్ని స్వీకరించాలని, కార్యకర్తలకు సభ్యత్వం అనేక రకాలుగా ఉపయోగపడుతుందన్నారు. ప్రధానంగా రూ 100 లతో ఐదు లక్షల ప్రమాద బీమా ఉంటుందన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన వారికి మట్టి ఖర్చులు నిమిత్తం వెంటనే 10000 సాయం అందించడం జరుగుతుందన్నారు. తెలుగువాళ్లకు ఎన్టీఆర్ ప్రపంచస్థాయి గుర్తింపు తెచ్చారని, తెలుగుజాతి ఔనత్యం కోసం చంద్రబాబు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కార్యకర్తల సంక్షేమం కోసం పార్టీ పనిచేస్తుందన్నారు.



రాజకీయ కక్షలకు బలైన అనేక కుటుంబాలకు పార్టీ అండగా నిలిచిందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలుగుదేశం పార్టీలోనే కార్యకర్తల సంక్షేమ నిధి ఉండడం గర్వకారణం అన్నారు. ప్రతిపక్షంలో సైతం కార్యకర్తలకు అనుక్షణం యువనేత లోకేష్ అండగా నిలిచారని గుర్తు చేశారు. నియోజకవర్గంలో ప్రతి ఒక్కరు స్వయంగా సభ్యత్వాన్ని తీసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరితో సభ్యత్వాన్ని తీసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఆరు మండలాల్లో సభ్యత్వ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఆయా మండలాల అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు.


# బుడమేరు వరద బాధితులకు కమ్మ వారి ఐక్య సేవా సమితి ఆంధ్రప్రదేశ్ ఆర్థిక చేయూత



విజయవాడ,అక్టోబర్ 26 ( రాయల్ జర్నలిజం) కమ్మవారి ఐక్య సేవా సమితి ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం కండ్రిక లో బుడమేరు వరదలలో సర్వస్వం కోల్పోయిన సూర్యదేవర రాధా, కొడాలి స్వాతి, పెమ్మసాని నాగలక్ష్మి, నెల్లూరి పుష్పావతి, కాట్రగడ్డ కృష్ణ ప్రసాద్, పరుచూరి వనజ తదితర కుటుంబాలకు 80,016 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ సందర్భంగా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పరుచూరి రామకృష్ణ మాట్లాడుతూ బుడమేరు వరద బాధితులకు గత నెలలో 200 కుటుంబాలకు వంట సామాగ్రి, మూడు రోజులు శిబిరాలలో భోజనం ఏర్పాటు, నిత్యవసర వస్తువులు కూరగాయలు, మందులు పంపిణీ చేసినట్లు తెలియజేశారు.

# టిడిపి సభ్యత్వ భీమా కార్యకర్తలకు ధీమా

## టిడిపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్...




వింజమూరు,అక్టోబర్ 26 (రాయల్ జర్నలిజం ) నారా చంద్రబాబునాయుడు ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా మొదలైన తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా వింజమూరు, కలిగిరి మండలాలలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పాల్గొన్నారు.వింజమూరు మండలం వెలమ బజార్, కలిగిరి మండలం తెలుగుదేశం పార్టీ ఆఫీస్ నందు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని స్థానిక నాయకులు, కార్యకర్తలతో సభ్యత్వము రిజిస్ట్రేషన్ చేయించారు. అనంతరం కాకర్ల సురేష్ మాట్లాడుతూ టిడిపి సభ్యత్వ నమోదు అనేది ఒక బృహత్తర కార్యమని, ఈరోజు నుండి ప్రారంభం అవుతున్న తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు అన్ని వర్గాల ప్రజలు



పాల్గొని విజయవంతం చేయాలని, గౌరవనీయులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో సభ్యులుగా చేరడం ఒక వరంగా భావించాలని,బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఏర్పడినటువంటి తెలుగుదేశం పార్టీలో ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసుకొని భాగస్వామ్యం కావాలని కేవలం 100 రూపాయలతో సభ్యత్వం తీసుకోవడం ద్వారా ప్రమాదవశాత్తు మరణం సంభవిస్తే 10వేల రూపాయల మట్టి ఖర్చులను, 5లక్షల బీమా సౌకర్యమును కల్పించిన ఏకైక రాజకీయ పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు.ప్రతి గ్రామంలో ఒక పండుగ వాతావరణంగా ఈ సభ్యత్వం నమోదు కార్యక్రమం ప్రారంభించాలని అన్ని మండలాల నాయకులను, కార్యకర్తలను కోరారు.

# 28న జరిగే అగ్రిగోల్డ్ బాధితుల ధర్నాను జయప్రదం చేయాలి




భట్టిప్రోలు, అక్టోబర్ 26 (రాయల్ జర్నలిజం): అగ్రిగోల్డ్ బాధితుల సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 28న విజయవాడలోని ధర్నా చౌక్ వద్ద నిర్వహించ తలపెట్టిన అగ్రిగోల్డ్ బాధితుల మహా విజ్ఞాపన దీక్షను విజయవంతం చేయాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రేపల్లె ఏరియా కన్వీనర్ గొట్టుముక్కల బాలాజీ విజ్ఞప్తి చేశారు. శనివారం భట్టిప్రోలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు పిలుపు మేరకు నిర్వహిస్తున్న ఈ దీక్షలో బాధితులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బాలాజీ కోరారు. గత ప్రభుత్వం ఎన్నికలకు ముందు తాము అధికారంలోకి వచ్చిన ఆరు మాసాలలో బాధితులందరికి పూర్తిగా చెల్లిస్తామని హామీ నిచ్చి అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి 906 కోట్లరూపాయలు చేతులు దులుపుకుందని ఆరోపించారు. మరణించిన బాధితుల కుటుంబాలకు రూ. 10 లక్షలు ఎగ్రేషియా ఇస్తామని ఇచ్చిన హామీని మరచిపోయారని ఆయన అన్నారు. 9.25 లక్షల మంది అగ్రిగోల్డ్ బాధితుల సమస్యను పరిష్కరిస్తామని కూటమి ప్రభుత్వం ఎన్నికల మానిఫెస్టోలో తెలిపిందన్నారు. కష్టాల్లో ఉన్న అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన చెప్పారు తెలిపారు. 28న విజయవాడలో జరిగే మహా విజ్ఞాపన దీక్షలో అగ్రిగోల్డ్ బాధితులు పాల్గోని విజయవంతం చేయాలని బాలాజీ కోరారు. ఈ సమావేశంలో ఏఐటియుసి నాయకులు బండారు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



బాపట్ల ,అక్టోబర్ 26 ( రాయల్ జర్నలిజం) టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు ఆదివారం బాపట్ల మండలం లోని జమ్ములపాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి నియోజకవర్గంలో ని మొదటి శాశ్వత సభ్యత్వం తీసుకున్న శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ఈ




కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివ సాంబి రెడ్డి, బాపట్ల పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు సలగల రాజశేఖర్ బాబు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు, గ్రామ పార్టీ అధ్యక్షులుకరణం యజ్ఞేశ్వరరావు మరియు నియోజకవర్గ గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నా బిడ్డలపై ప్రమాణం చేస్తా.. జగన్, సుబ్బారెడ్డి చేస్తారా?: వైఎస్ షర్మిల

(మొదటి పేజీ తరువాయి)

జగన్‌వే కాబట్టి ఆయన జైలుకు వెళ్లారని సుబ్బారెడ్డి చెబుతున్నారు. భారతి పేరు మీద ఆస్తులు ఉంటే ఆమె ఎందుకు జైలుకు వెళ్లలేదు? ఎవరైనా గిఫ్ట్ ఇస్తే ఎంవోయూ రాసుకుంటారా? మీరు ఎంవోయూ రాశారంటేనే ఇవ్వాల్సిన బాధ్యత ఉందని అర్థం. దీనికి సుబ్బారెడ్డి సమాధానం చెప్పాలి. కన్నతల్లిపై కేసు వేసిన వ్యక్తి ఈ లోకంలో ఎవరైనా ఉన్నారా? ఇలాంటి గొడవలు అందరి ఇళ్లలో ఉండేవే అని అని సునాయాసంగా మాట్లాడుతున్నారు. మీకు మానవత్వం లేదా?ఎవరో మాట్లాడితే బాధపడేదాన్ని కాదు.. సుబ్బారెడ్డి బాబాయి మాట్లాడే వరకు చాలా బాధపడ్డా. కళ్లలో నీళ్లు తిరిగాయి" అని ఆవేదన వ్యక్తం చేశారు.

**జగన్ నాయకుడో.. శాడిస్టో వైకాపా నేతలు అర్థం చేసుకోవాలి**

జగన్ కోసం నేను, అమ్మ.. ఎంతో కష్టపడ్డాం. ఐదేళ్లుగా ఎంవోయూ నా దగ్గర ఉన్నా ఒక్క మీడియా హౌస్‌కు వెళ్లలేదు. ఎన్ని కష్టాలు వచ్చినా ఎంవోయూ వాడుకోలేదు.. ఎక్కడా బయటపెట్టలేదు. వైఎస్ కుటుంబం గురించి చెడ్డగా చెప్పుకొంటారనే ఎంవోయూ గురించి ఎప్పుడూ చెప్పలేదు. జగన్ కోసం రెండు ఎన్నికల్లో పాదయాత్ర చేశా. చెల్లి కోసం ఇది చేశానని జగన్ జన్మలో ఒక్కటైనా చెప్పగలరా? జగన్ బెయిల్ రద్దవుతుంది కాబట్టి కోర్టులో కేసు వేశామని చెబుతున్నారు. తనకి లాభం జరుగుతుంది అంటే తల్లిని కోర్టుకు ఈడుస్తారా? సొంత కుమారుడే తల్లిని కోర్టుకు లాగడం దారుణం కాదా? రాజశేఖర్‌రెడ్డి పేరు ఎఫ్‌ఐఆర్‌లో లేకపోతే.. కేసు నుంచి జగన్ బయటపడటం అసాధ్యమని భావించి పొన్నవోలు సుధాకర్‌రెడ్డి మూడు కోర్టుల చుట్టూ తిరిగి రాజశేఖర్‌రెడ్డి పేరును సీబీఐ ఎఫ్‌ఐఆర్‌లో చేర్పించారు. తనకు లాభం జరుగుతుందనుకుంటే ఎంతటివారినైనా జగన్ అణచివేస్తారు. విజయమ్మను కోర్టుకు లాగడానికి కారణం ఎవరు? మీ నాయకుడు ఎలాంటి వాడో వైకాపా శ్రేణులు ఆలోచించాలి. జగన్ లాంటి వ్యక్తి నాయకుడో.. శాడిస్టో వైకాపా నేతలు అర్థం చేసుకోవాలి. నేనేం తప్పు చేశానో చెప్పాలని వైకాపా నేతలు, కార్యకర్తల్ని అడుగుతున్నా" అని షర్మిల అన్నారు.

# భారత - చైనాల స్నేహ పునరుద్ధరణ వెనుక

భారత పరిశ్రమ వర్గాలు – బ్లూమ్బెర్గ్ ప్రధాని మోడీ, చైనా అధ్యక్షుడు జి జిన్పింగ్ మధ్య ఇటీవలి పురోగతి వెనుక భారతీయ వ్యాపారాల వత్తిడి ఉందని బ్లూమ్బెర్గ్ రాసింది. ఈ రెండు పొరుగు దేశాలు ఈ వారం ప్రారంభంలో హిమాలయాలలోని వివాదాస్పద సరిహద్దు ప్రాంతంపై ఒక ఒప్పందానికి వచ్చాయి. రష్యాలోని కజాన్లో బుధవారం జరిగిన బ్రిక్స్ సదస్సులో దాదాపు ఐదేండ్ల తర్వాత మోడీ, జింగ్పింగ్ల మధ్య తొలి ద్వైపాక్షిక సమావేశం జరిగింది. 2020 సరిహద్దు ఘర్షణ తర్వాత చైనాపై విధించిన ఆంక్షలను సడలించాలని భారత పెట్టుబడిదారులు నెలల తరబడి మోడీ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు. ఈ విషయం గురించి తెలిసిన పేరులేని అధికారులను ఉటంకిస్తూ బ్లూమ్బెర్గ్ రాసింది. ఈ చర్యల కారణంగా భారతీయ కంపెనీలకు ఎదురుదెబ్బలు తగిలాయని, ముఖ్యంగా చిప్మేకింగ్లో భారత్ను తయారీ కేంద్రంగా మార్చాలనే మోడీ పుష్ను దెబ్బతీస్తున్నాయని వివిధ కంపెనీల సీఈఓలు పేర్కొన్నారు. హిమాలయ పర్వతాలలో 3,500–కిమీ వివాదాస్పద సరిహద్దు అయిన లైన్ ఆఫ్ యాక్చువల్ కంట్రోల్ (ఎల్ ఏ సీ) వద్ద 2020లో జరిగిన ఒక సంఘటన తర్వాత న్యూ ఢిల్లీ , బీజింగ్ల మధ్య సంబంధాలు క్షీణించాయి. సైనికుల మధ్య జరిగిన ఘర్షణల్లో 20 మంది భారతీయ, నలుగురు చైనా సైనికులు మరణించారు. ఈ సంఘటన తరువాత, మోడీ ప్రభుత్వం భారతదేశంలో పెట్టుబడులు పెట్టాలని కోరుకునే చైనా వ్యాపారాలపై కఠినమైన నిబంధనలను విధించింది. వందలాది చైనీస్ యాప్లను నిషేధించింది. వీసా ఆమోదాలను పరిమితం చేసింది. ఈ చర్యలు భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాలను నిర్మించడానికి చైనా కంపెనీ బివైడి 1 బిలియన్ డాలర్ల ప్రణాళికతో సహా అనేక పెట్టుబడుల ప్రతిపాదనలు పతనానికి దారితీశాయని బ్లూమ్బెర్గ్ నివేదించింది. తమ సంబంధాలను మెరుగుపరచడం , అభివృద్ధి చేయడంపై మోడీ సూచనలకు చైనా అధ్యక్షుడు 'సూత్రప్రాయంగా' అంగీకరించాడు. జిన్హువా వార్తా సంస్థ ప్రకారం, మొత్తం సంబంధాలను ప్రభావితం చేయకుండా కొన్ని విభేదాలను నిరోధించడానికి ఇద్దరు నాయకులు అంగీకరించారు.

# స్మితా సబర్వాల్కు రేవంత్ బంపర్ గిఫ్ట్.. ?



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో. ప్రస్తుతం ఐఏఎస్ ల పంచాయతీ కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఇటీవల కాలంలో తెలంగాణలో పనిచేసిన 11 మంది ఐఏఎస్ అధికారులు ఏపీకి వెళ్లిపోయారు. అందులో అమరాపాలి ఉన్న సంగతి తెలిసిందే. ఆమెది ఏపీ కావడంతో అక్కడికి తరలించింది కేంద్ర ప్రభుత్వం. రేవంత్ రెడ్డి సర్కార్ ఎంత చెప్పినా కూడా కేంద్రం వినలేదు. కోర్టును ఆశ్రయించినా కూడా అమరపాలి లాంటి అధికారులందరూ తరలిపోవాల్సి వచ్చింది. అయితే ఏపీకి వెళ్లిన 11 మంది అధికారులు చాలా కీలకమైన వారే. అయితే ఇలాంటి నేపథ్యంలో వాళ్ల స్థానాలను భర్తీ చేసేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. స్మితా సబర్వాల్ కి కీలక పదవి ఇచ్చి.. అమరపాలి స్థానాన్ని భర్తీ చేయాలని రేవంత్ రెడ్డి అనుకుంటున్నారట. హైదరాబాద్ డెవలప్మెంట్ అలాగే డ్రగ్స్ నిర్మూలనపై స్మిత సబర్వాల్ కు కీలక పదవి ఇచ్చేలా ప్లాన్ చేస్తున్నారట రేవంత్ రెడ్డి. కెసిఆర్ ప్రభుత్వంలో స్మిత సబర్వాల్ చాలా చురుకుగా పనిచేసిన సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడు కూడా ఆమెకు ఈ బాధ్యతలు ఇస్తే సమర్థవంతంగా చేస్తుందని.. ఉన్నతాధికారులు సూచించడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా అదే.. నిర్ణయాన్ని తీసుకున్నారట. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన కూడా రానుందట.

# మహారాష్ట్ర ఎన్నికల బరిలో కాంగ్రెస్ 23 మంది అభ్యర్థుల జాబితా విడుదల

న్యూఢిల్లీ : మహారాష్ట్ర ఎన్నికల పోరులో 23 మంది అభ్యర్థులతో కూడిన రెండో జాబితాను కాంగ్రెస్ విడుదల చేసింది. జాబితాలోని చాలా మంది పేర్లు విదర్భ ప్రాంతానికి చెందినవి. నాగ్పూర్ సౌత్ నుంచి గిరీష్ పాండవ్, వార్ధా నుంచి శేఖర్ షిండే, యవత్మాల్ నుంచి అనిల్ మంగుల్కర్లకు కాంగ్రెస్ టిక్కెట్లు ఇచ్చింది. కాంగ్రెస్ అభ్యర్థుల మూడో జాబితాను కూడా నేడు విడుదల చేయనున్నారు. 48 మంది అభ్యర్థుల పేర్లతో కూడిన తొలి జాబితాను రెండు రోజుల క్రితం కాంగ్రెస్ విడుదల చేసింది. కాంగ్రెస్ ప్రకారం.. భుజబల్ నుంచి రాజేష్ తుకారాం, జల్గావ్ నుంచి స్వాతి వాకేకర్, సవనేర్ నుంచి అనుజా సునీల్ కేదార్, భండారా నుంచి పూజా ఠక్కర్, రాలేగావ్ నుంచి బసంత్ పుర్కే, కమతి నుంచి సురేశ్ భవార్, అర్జుని నుంచి దిలీప్ బన్సోద్, బసాయి నుంచి విజయ్ పాటిల్ అభ్యర్థులుగా నిలిచారు. కందవలి–తూర్పు నుంచి కాలు బధెలియా, అమీ నుంచి జితేంద్ర మోఘే, జల్నా నుంచి కైలాష్ గోరంటియాల్, షిరోలి నుంచి గణపత్ రావ్ పాటిల్లకు కూడా పార్టీ గుర్తులు ఇచ్చింది. కాంగ్రెస్ ఇప్పటివరకు 71 మంది పేర్లను విడుదల చేసింది. తుది జాబితాను కూడా పార్టీ నేడు విడుదల చేయనుంది. కాంగ్రెస్



ప్రస్తుతం 85 స్థానాలను ప్రకటించింది. అయితే ఆ పార్టీ కనీసం 90–95 స్థానాల్లో అభ్యర్థులను నిలబెడుతుందని చెబుతున్నారు. ఇందుకోసం మిత్రపక్షాలతో చర్చలు సాగుతున్నాయి. అంతకుముందు కాంగ్రెస్ తొలి జాబితాలో సీనియర్ నేతల పేర్లను ప్రకటించింది. కాంగ్రెస్ తొలి జాబితాలో విపక్ష నేత విజయ్ వాడెట్టివార్, రాష్ట్ర అధ్యక్షుడు నానా పటోలే, మాజీ సీఎం పృథ్వీరాజ్ చవాన్, బాలాసాహెబ్ థోరట్ పేర్లతో మొత్తం 48 మంది అభ్యర్థులను ప్రకటించారు.

# ఛార్టర్డ్ విమానంలో ఆ భారతీయులను వెనక్కిపంపిన అమెరికా.. ఎందుకంటే?



న్యూఢిల్లీ : అమెరికాలో అక్రమ వలసదారులను నియంత్రించాలని యూఎస్ డిపార్ట్మెంట్ ఆఫ్ హోంల్యాండ్ (డీహెచ్ఎస్) ప్రయత్నిస్తుంది. ఇందులోభాగంగా తమ దేశంలో అక్రమంగా ఉంటున్న భారతీయులను వెనక్కి పంపించినట్లు డీహెచ్ఎస్ పేర్కొంది. అక్టోబరు 22న ప్రత్యేక విమానంలో వీరిని భారత్కు పంపినట్లు తెలిపింది. భారత ప్రభుత్వ సహకారంతోనే ఈ చర్యలు చేపట్టినట్లు అమెరికా వెల్లడించింది. 'చట్టబద్ధత లేకుండా అమెరికాలో ఉంటున్న భారతీయ పౌరులను వెనక్కి పంపాలని నిర్ణయించుకున్నాం. వలస వచ్చిన ప్రజలు స్మగ్లర్ల చేతిలో బందీలు కాకుండా ఉండేందుకే ఈ చర్యలు తీసుకుంటున్నాం' అని డీహెచ్ఎస్ సీనియర్ అధికారి క్రిస్టీ ఎ.కనెగాల్లో పేర్కొన్నారు. గత జూన్ నెలలో ది బోర్డర్ ప్రెసిడెన్షియల్ విడుదల చేసిన ప్రకటన ప్రకారం.. అమెరికా నైరుతి సరిహద్దుల్లో అనధికారిక వలసలు 55 శాతం తగ్గినట్లు డీహెచ్ఎస్ గుర్తించింది. ఈ క్రమంలోనే 2024 ఆర్థిక సంవత్సరంలో దాదాపు 1,60,000 మంది అక్రమ వలసదారులను వెనక్కి పంపినట్లు తెలిపింది. 495కు పైగా ప్రత్యేక విమానాల్లో 145 దేశాలకు చెందిన వలసదారులను వెనక్కి పంపింది. వీరిలో భారత్తో పాటు కొలంబియా, ఈక్వెడార్, పెరూ, ఈజిప్ట్, మారిటానియా, సెనెగల్, ఉజ్బెకిస్థాన్, చైనా దేశాల పౌరులు ఉన్నారు. ఈ చర్యలు కఠినమైన సరిహద్దు సమస్యలను పరిష్కరించడం, అక్రమ వలసలను నియంత్రించడంతో పాటు చట్టబద్ధమైన వలసల మార్గాలను ప్రోత్సహించేందుకేనని అమెరికా వెల్లడించింది.

# ప్రారంభమైన పత్తి కొనుగోలు.. క్వింటాకు ఎంత ధర నిర్ణయించారంటే

అమరావతి : పత్తి కొనుగోళ్లపై తెలంగాణలో ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఆదిలాబాద్ పత్తి కొనుగోలు మార్కెట్లో 24 గంటల తర్వాత ఎట్టకేలకు కాటన్ కొనుగోలు ప్రారంభమైంది. క్వింటాల్కు 6వేల 840 రూపాయల ధర నిర్ణయించి.. వ్యాపారులు పత్తి కొనుగోళ్లు ప్రారంభించారు. తొలి రోజు పత్తి అమ్మకాల్లో ప్రతిష్టంభనతో సోమవారం నుండి నిరవధికంగా పత్తి కొనుగోళ్లు చేపడుతామన్నారు అధికారులు. పత్తి రైతులకు పలు సూచనలు చేశారు. ప్రైవేట్ వ్యాపారులు, అధికారులు కుమ్మక్కై రైతులను నిలువునా ముంచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు రైతులు. తేమ శాతం 8నుంచి 12 శాతం ఉన్న కాటన్ మాత్రమే కొనుగోలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. రెండు రోజుల క్రితం లోడ్ చేసిన ట్రాక్టర్లలో తేమ శాతం కనీసం 18శాతం వరకూ మినహాయింపు ఇవ్వాలని కోరుతున్నారు. పత్తి కొనుగోళ్లు, రైతులు ఇబ్బందులపై మాజీ మంత్రి కేటీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. తెల్ల బంగారం తెల్లబోతుందన్నారు. బోనస్ మాట దేవుడెరుగు..మద్దతు ధరకే దిక్కులేదన్నారు. పత్తి రైతు దళారుల చేతిలో చిత్తవుతున్నాడని.. సీసీఐ కొర్రీలు పెట్టి కొనుగోళ్లు నిలిపివేసిందని ప్రభుత్వంపై మండిపడ్డారు. రైతన్న ఆగమైతుంటే ప్రభుత్వం పత్తా లేదు. పత్తి కొనుగోలుపై ప్రభుత్వానికి శ్రద్ధ లేదని విమర్శించారు కేటీఆర్.



ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్న బుద్ధి లేదన్నారు.

**ఏపీలోని కర్నూలు మార్కెట్కు పోటెత్తిన ఉల్లి**

కర్నూలు వ్యయసాయ మార్కెట్కు ఉల్లి పంట పోటెత్తింది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఈ ఏడాది ఉల్లి దిగుబడి గణనీయంగా పెరిగింది. కర్నూలు జిల్లాలో దాదాపు 25 వేల హెక్టార్లలో ఉల్లి సాగు చేశారు రైతులు. ఎక్కువ రోజులు పొలంలో ఉంచితే పంట కుళ్లిపోతుంది. ఆలస్యమైతే ధర పతనమవుతుంది. దీంతో రైతులు వాహనాల్లో ఉల్లిని మార్కెట్కు తరలించారు. ఉల్లి లోడ్తో ఉన్న వాహనాలు వ్యవసాయ మార్కెట్ నుంచి కొత్త బస్టాండ్ వరకు క్యూలో పెట్టాల్సిన పరిస్థితి వచ్చింది. క్వింటాల్ ఉల్లి ధర గరిష్టంగా 4వేల 6వందల 39 రూపాయలు ఉండగా..

# కమలా హారిస్ ప్రచారంలో ట్రంప్ మద్దతుదారుల హల్చల్

వాషింగ్టన్: త్వరలో అమెరికా అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. దీంతో డెమోక్రాటిక్ అభ్యర్థి కమలాహారిస్, రిపబ్లికన్ అభ్యర్థి, అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పోటాపోటీగా ప్రచారాల్లో పాల్గొంటున్నారు. ప్రజల మద్దతు కూడగట్టుకోవడానికి ముమ్మరంగా పావులు కదుపుతున్నారు. కాగా తాజాగా టెక్సాస్లోని హ్యూస్టన్లో నిర్వహించిన ప్రచార ర్యాలీలో హారిస్ పాల్గొన్నారు. అయితే హ్యూస్టన్లో రిపబ్లికన్లు అధికంగా ఉండటంతో ఈమె ర్యాలీకి పలు ఇబ్బందులు ఎదురయ్యాయి .ప్రజలనుద్దేశించి హారిస్ ప్రసంగిస్తున్న సమయంలో ట్రంప్ మద్దతుదారులు ఆమెకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆందోళనలు సృష్టించారు. వారి చర్యలతో ర్యాలీకి అంతరాయం కలిగించడంతో ఆమె ఆగ్రహానికి గురయ్యారు. "వీరందరినీ వీధుల్లో నిర్వహించే చిన్న చిన్న ర్యాలీలకు పంపండి. అది వారికి సరదాగా ఉంటుంది. కొందరికి పెద్దగా దిశానిర్దేశాలు ఏమీ ఉండవు" అంటూ కౌంటర్ ఇచ్చారు. దీంతో డెమోక్రాట్లు హారిస్కు మద్దతుగా నినాదాలు చేస్తూ ఆందోళనకారులను అక్కడినుంచి పంపేశారు. అమెరికా అధ్యక్ష ఎన్నికలు నవంబర్ 5న జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో కమలాహారిస్కు విజయావకాశాలు మెరుగ్గా ఉన్నట్లు వివిధ సర్వేలు వెల్లడిస్తున్నాయి. ఎన్నికల నేపథ్యంలో ముమ్మరంగా ప్రచారాల్లో పాల్గొంటున్న అభ్యర్థులు కమలాహారిస్, ట్రంప్ తమ ప్రసంగాల్లో అమెరికాలోని.. పలు కీలక అంశాలపై భిన్న స్వరాలు వినిపిస్తున్నారు.




అబార్షన్ హక్కుల నుంచి నానాటికీ పెరిగిపోతున్న తుపాకీ సంస్కృతి నిర్మూలన వరకు.. తమ ప్రసంగాల్లో పలు హామీలను ఇస్తున్నారు. కాగా ఇద్దరు అభ్యర్థుల మధ్య గట్టి పోటీ నెలకొంటున్నట్లుగా అంతర్జాతీయ మీడియా వర్గాలు వెల్లడిస్తున్నాయి. కాగా అమెరికాలో తాజాగా నిర్వహించిన ముందస్తు ఎన్నికల్లో దాదాపు 2.1 కోట్ల మంది ప్రజలు ఓటుహక్కును వినియోగించుకున్నట్లుగా యూనివర్సిటీ ఆఫ్ ఫ్లోరిడాలోని ఎలక్షన్ ల్యాబ్ వెల్లడించింది. నవంబర్ 5న దేశవ్యాప్తంగా పోలింగ్ ప్రక్రియ జరగనున్న నేపథ్యంలో ఏర్పాటుచేసిన ముందస్తు పోలింగ్ సౌకర్యాన్ని 78 లక్షల మంది వినియోగించుకోగా.. మెయిల్ బ్యాలెట్ ద్వారా మరో 1.33 కోట్ల మంది ఓటేసినట్లు ఎలక్షన్ ల్యాబ్ పేర్కొంది.

# 2029కల్లా ప్రతీ ఒక్కరికీ ఇల్లు...యూనిట్ కాస్ట్ పెంపుతోపాటు బ్యాంకుల నుంచి రుణాలు ఇచ్చేలా ప్లాన్




అమరావతి : 'రాష్ట్రంలో ఏ ఒక్క నిరుపేద కూడా నాకు ఇల్లు లేదనే మాట అనే అవకాశం లేకుండా 2029 కల్లా రాష్ట్రంలోని నిరుపేదలు అందరికీ శాశ్వత గృహాలు నిర్మించాలనేది ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ప్రకటించారు. ఇల్లు లేనివారు ఉండకూడదనేది సీఎం చంద్రబాబు నాయుడు టార్గెట్గా పెట్టుకున్నారని చెప్పుకొచ్చారు. సీఎం ఆదేశాలతో గృహ నిర్మాణ కార్యక్రమాలను రాష్ట్రంలో పెద్ద ఎత్తున చేపడుతున్నట్లు మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన–2 మార్గదర్శకాలకు అనుగుణంగా 2025 నుండి 2029 మధ్య కాలంలో రాష్ట్రంలో పెద్ద ఎత్తున శాశ్వత గృహాలను నిర్మించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని వెల్లడించారు. పీఎంఏవై–2 క్రింద లబ్దిదారులకు మరింత మేలు కలిగే విధంగా యూనిట్ కాస్టును పెంచాలని...లబ్దిదారులకు ఎటువంటి గ్యారెంటీ లేకుండా మంజూరు చేసిన గృహాన్నే సెక్యూరిటీగా పెట్టుకుని ఋణాలు బ్యాంకులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రాన్ని కోరడం జరిగిందని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు.

**ప్రజా సంక్షేమానికి చంద్రబాబు పెద్దపీట**

ఒక వైపు అభివృద్ధి కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టడంతో పాటు ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు కూడా పెద్ద పీటవేస్తూ తమ ప్రభుత్వం ముందుకు వెళుతుందని మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. సామాజిక భద్రతా పింఛన్లను రూ.3 వేల నుండి 4 వేలకు పెంచడం..ఈ నెల 31 నుండి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని ప్రారంభించడం, గత ప్రభుత్వం రైతులకు ఎగ్గొట్టిన ధాన్యం బకాయిలను చెల్లించడం తదితర సంక్షేమ కార్యక్రమాలను తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో అమలు చేస్తున్నట్లు మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు. అయితే వ్యక్తి గత కక్షలతో చెదురు మదురుగా రాష్ట్రంలో జరిగే దురదృష్ట సంఘటనలను ప్రభుత్వానికి ఆపాదిస్తూ ప్రభుత్వం పై బురద చల్లే విధంగా గత ముఖ్యమంత్రి ప్రయత్నించడం సరికాదన్నారు. రాష్ట్రంలో ఎటువంటి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా కట్టుదిట్టమైన చర్యలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో లక్షల ఎకరాల వ్యవసాయ, పట్టణ భూములు ఉన్నాయని, గత ప్రభుత్వ హయాంలో వాటి విలువ ఎంతో దిగజారి ఎన్నో లక్షల కోట్లను ప్రజలు నష్టపోయారన్నారు. అయితే ప్రస్తుత ముఖ్యమంత్రి దూర దృష్టి కారణంగా మరియు ఆయనపై ఉన్న విశ్వాసం, భరోసా కారణంగా రాష్ట్రంలో ఆస్తుల విలువలు కూడా భారీ స్థాయిలో పెరిగాయని మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు.

**పెట్టుబడులకు గమ్యస్థానం ఏపీ**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బ్రాండ్ ఇమేజ్తో పెట్టుబడులకు గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్ మారిందని రాష్ట్రమంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. దాదాపు రూ.30 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించేలా 20 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశలు కల్పించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ఆరు నూతన పాలసీల నేపథ్యంలో దేశ, విదేశాలకు చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్తలు అంతా ఆంధ్రప్రదేశ్ వైపుకు చూస్తున్నారన్నారు. పరిశ్రమలు, ఎం.ఎస్.ఎం.ఇ. ఫుడ్, గ్రీన్ ఎనర్జీ, ప్రైవేటు పార్కులు, ఎలక్ట్రానిక్స్కు సంబంధించిన ఆరు నూతన పాలసీలను రాష్ట్ర ప్రభుత్వం రూపొందించడం జరిగిందని చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వ పాలనలో గాడితప్పిపోయిన వ్యవస్థలు అన్నింటినీ ట్రాక్లో పెడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధిపదంలో పరుగులు పెట్టించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని మంత్రి కొలుసు పార్థసారథి కొనియాడారు.

**ఏపీ అంటే ఏ–అమరావతి,పీ–పోలవరం**

ఎంతో దూర దృష్టి ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏపీ అంటే ఎ–అమరావతి, పి–పోలవరం అనే బ్రాండ్తో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్నారని మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. చంద్రబాబు నాయుడు సీఎం అయిన వెంటనే పోలవరానికి కేంద్ర నిధులను ఈ ఆర్థిక సంవత్సరంలో మంజూరు చేయించడంలో ఘన విజయాన్ని సాధించారని కొనియాడారు. వచ్చే రెండుమూడేళ్లలో ఈ ప్రాజక్టు పూర్తి అవుతుందనే గట్టి విశ్వాసాన్ని రాష్ట్ర ప్రజల్లో ముఖ్యమంత్రి కల్పించారని చెప్పుకొచ్చారు. రాష్ట్ర రాజధాని అయిన అమరావతి ఇప్పటి వరకూ ఒక మిథ్యగా ఉండేదని, అయితే రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టినప్పటి నుండి అమరావతి అభివృద్ధి పనులు ఎంతో నూతనోత్సాహంతో వేగవంతంగా ముందుకు వెళుతున్నాయన్నారు. రానున్న రెండు మూడేళ్లలో రాష్ట్ర రాజధాని అమరావతి అంతర్జాతీయ ప్రమాణాలతో గొప్ప కేపిటల్ సిటీగా మారుతుందనే భరోసాని, విశ్వాసాన్ని రాష్ట్ర ప్రజల్లో ముఖ్యమంత్రి కల్పించారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో రాష్ట్రంలో రైల్వే, జాతియ రహదారుల అభివృద్ధికై కేంద్రం నుండి పెద్ద ఎత్తున నిధులు మంజూరు అవ్వడం జరిగిందన్నారు. రాష్ట్రంలో రైల్వే ప్రాజక్టుల అభివృద్ధికై రూ.9,138 కోట్లు, జాతీయ రహదారుల అభివృద్ధికై రూ.6,280 కోట్లను కేంద్ర రాష్ట్రానికి మంజూరు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో చేపట్టిన అమరావతి, పోలవరం, రైల్వే, జాతీయ రహదారుల అభివృద్ధి పనుల ఫలితంగా సామాజిక ఆర్థికాభివృద్ధి ఎంతో గొప్పగా జరిగి భవిష్యత్తు ఎంతో ఉజ్వలంగా ఉంటుందనే ఆశాభావాన్ని కొలుసు పార్థసారథి వ్యక్తం చేశారు.


# మహానంది ఆలయానికి కోట్లు విలువైన ఆస్తి రాసిచ్చిన దాత

అమరావతి : రాయలసీమ ముఠాకక్షలకే నిలయం. అని చాలామంది భావిస్తారు. ఇది చారిత్రక ఆలయాలకు కూడా ప్రసిద్ధి. సెంటు స్థలం కోసం కత్తులు దువ్వే సీమలో కోట్ల రుపాయల విలువైన భూమిని భక్తితో ఓ కుటుంబం ఆలయానికి దారాదత్తం చేసింది. మహానంది ఆలయానికి ఓ రిటైర్డ్ అధ్యాపకుడు భూములతో పాటు విలువైన ఇంటి స్థలం కూడా రిజిస్ట్రేషన్ చేశారు. ఆ పత్రాలను మహానంది ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (ఇవొ) శ్రీనివాసరెడ్డికి అందించారు. "గతంలో కూడా ఆ లెక్చరర్ రెండు ఎకరాల వ్యవసాయ భూమి ఆలయానికి కానుకగా సమర్పించారు" అని మహానంది ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి 'ఫెడరల్ ఆంధ్ర ప్రదేశ్'ప్రతినిధికి స్పష్టం చేశారు. ఉమ్మడి కర్నూలు జిల్లా (ప్రస్తుతం నంద్యాల) పరిధిలో ఉన్న మహానందీశ్వర ఆలయానికి ఆధ్యాత్మిక ప్రపంచంలో విశిష్ట స్థానం ఉంది. మహానంది మండలంలోని మహానందీశ్వర ఆలయం క్రీ.శ ఏడో శతాబ్దానికి చెందింది. నంద్యాల జిల్లా నుంచి 14 కిలోమీటర్ల దూరంలోని నల్లమల కొండకు తూర్పున ఉన్న అటవీప్రాంతంలోని ఇది ఓ సుందరమైన ప్రదేశం కూడా. ప్రకృతి ఒడిలో విస్తరించి ఉన్న ఈ ఆలయం వద్ద నిరంతరాయంగా నీటి ఊట రావడం ప్రత్యేకత. స్పటిక రాయిలో ప్రవహించే స్పష్టమైన నీరు ఇక్కడ విశేషమైంది. దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి వచ్చే యాత్రికులు ఈ క్షేత్రాన్ని దర్శిస్తూ ఉంటారు. ఇక్కడ శిల్ప సౌందర్యంతో పాటు ఆలయానికి పుష్కరిణి ఆకర్షణగా నిలుస్తుంది. ఈ పుష్కరణలో చిన్నపాటి సూది పడినా స్పష్టంగా కనిపించే విధంగా నీరు స్వచ్ఛంగా ఉంటుంది. ఇదే ఇక్కడి ప్రత్యేకత. ఈ నేపథ్యంలో.మహానందీశ్వర ఆలయ విశిష్టతలు, ఆధ్యాత్మికత ఆకర్షించిందేమో! లేకుంటే కుటుంబ వ్యవహారాల నేపథ్యంలో విరక్తి చెందారో తెలియదు. కానీ, రిటైర్డ్ లెక్చరర్ అయినా రాజు, శకుంతల దంపతులు రు. రెండు కోట్లకు పైగానే విలువైన 2.10 ఎకరాల సాగు భూమి, ఇంటిని ఆలయం పేరిట రిజిస్ట్రేషన్ చేశారు. ఆ



వివరాల్లోకి వెళితే..మహానంది మండలం గోపవరం గ్రామానికి చెందిన రిటైర్డ్ లెక్చరర్ రాజు, ఆయన భార్య శకుంతల దంపతులు మహానంది శ్రీకామేశ్వరి సహిత మహానందీశ్వరస్వామి భక్తులు. దీంతో తనకు ఉన్న రు. కోట్ల విలువైన 2.10 ఎకరాల భూమి తోపాటు ఇంటి స్థలాన్ని కూడా ఆలయం పేరిట రిజిస్ట్రేషన్ చేయించారు. ఆ పత్రాలను మహానంది ఆలయ ఈవో శ్రీనివాస రెడ్డికి అందించారు." గతంలో కూడా రిటైర్డ్ లెక్చరర్ రాజు రెండు ఎకరాల భూమిని ఆలయానికి రాసిచ్చారు" అని ఈఓ శ్రీనివాసరెడ్డి చెప్పారు. మహానందీశ్వరునికి ఆస్తులు దారాదత్త చేసిన రాజును అందరూ అభినందించారు. తన సొంత ఆస్తులు ఆలయానికి కానుకగా సమర్పించిన రాజు దంపతులకు అంతకుముందు ఆలయ మర్యాదలతో స్వాగతించారు. ఆస్తిపత్రాలు సమర్పించిన తర్వాత ఆ దంపతులకు స్వామి అమ్మవార్ల ప్రత్యేక దర్శనం చేయించారు. అర్చకులు అభిషేక పూజాదికాలు కూడా నిర్వహించారు. ఆ తర్వాత రాజు, శకుంతల దంపతులను ఆలయ అధికారులు ఆశీర్వాద మండపంలో సత్కరించి, ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలు అందించారు. మహానంది ఆలయానికి దాతలు అందిస్తున్న సహకారంతో యాత్రికుల కోసం సదుపాయాలు కూడా కల్పిస్తున్నారు. వసతి భవనాలను నిర్మించారు.

# జమిలి వేళ చంద్రబాబు కీలక నిర్ణయం..!




అమరావతి :ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ నేతలకు కీలక దిశా నిర్దేశం చేసారు. పొత్తుల కొనసాగింపు పైన ఆసక్తి కరంగా స్పందించారు. కేంద్రంలో జమిలి ఎన్నికల దిశగా అడుగులు వేస్తున్న వేళ సీఎం చంద్రబాబు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు.త్వరలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ భారీ మెజార్టీ రావాలని సూచిస్తూనే.. వచ్చే ఎన్నికల్లో మూడు పార్టీల పొత్తు కొనసాగాలని సూచించారు. ఇందు కోసం మూడు పార్టీల సమన్వయం కోసం చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు.ఏపీలో మూడు పార్టీల కూటమి గెలుపు శాశ్వతం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ నేతలకు నిర్దేశించారు. 2029 ఎన్నికల్లోనూ ఏపీలో ఎన్డీఏ గెలుపు కోసం ఇప్పటికే పని చేయాలని సూచించారు. త్వరలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల పైన కేడర్ ను అప్రమత్తం చేసారు.ప్రతి పట్టభద్రుడూ ఓటు నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రాభివృద్ధి కోసం కష్టపడి పని చేస్తున్న అంశాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఇప్పటికే రెండు నియోజకవర్గాల్లో అభ్యర్థులను ఖరారు చేయటంతో వారి గెలుపు కోసం మూడు పార్టీలు కలిసి కట్టుగా పని చేయాలని చంద్రబాబు నిర్దేశించారు.ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న ఉమ్మడి తూర్పు గోదావరి-పశ్చిమ గోదావరి, కృష్ణా-గుంటూరు జిల్లాల నేతలతో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్డీయే అభ్యర్థుల గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. జనసేన, బీజేపీలతో సమన్వయంతో ముందుకెళ్లాలని సూచించారు. తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి పట్టభద్రుల ఎన్నికల అభ్యర్థిగా పేరాబత్తుల రాజశేఖర్, గుంటూరు - కృష్ణా జిల్లాల అభ్యర్థిగా ఆలపాటి రాజేంద్రప్రసాద ను ఎన్డీయే తరపున ఇప్పటికే ప్రకటించిన విషయాన్ని గుర్తు చేసారు. ప్రతి నియోజకవర్గంలో మూడు పార్టీల నేతలతో కో ఆర్డినేషన్ మీటింగ్?లు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. మూడు పార్టీలు కలిసి పని చేయడం వల్ల మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో 93 శాతం సీట్లు సాధించామని స్పష్టం చేశారు.ఇదే సమయంలో మూడు పార్టీల మధ్య సమన్వయం కోసం మండల స్థాయిలో సమన్వయ కమిటీలు ఏర్పాటు చేయాలని చంద్రబాబు నిర్ణయించారు. ఏపీ బ్రాండ్? పునరుద్ధరించేందుకు సర్వశక్తులూ ఒడ్డుతున్నామని చెప్పారు. దేశం, రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వాలు చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. మంత్రులు, ఎమ్మెల్యేలంతా ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పని చేయాలని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లోనూ మూడు పార్టీల పొత్తు కొనసాగాలని .. తిరిగి విజయం దక్కేలా పార్టీ శ్రేణులు మిత్రపక్షాలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని చంద్రబాబు పార్టీ నేతలకు నిర్దేశించారు.

# చంద్రబాబు చొరవతో గుంటూరుకు గుడ్‌న్యూస్ చెప్పిన నరేంద్రమోడీ


అమరావతి : దేశమంతా ప్రస్తుతం ఎలక్ట్రిక్ మయం అవుతోంది. ఏ వస్తువు తీసుకున్నా, ఏది పట్టుకున్నా, ఒకవేళ ఎక్కడికైనా ప్రయాణం చేయాలన్నా.. అంతా ఎలక్ట్రిక్ మయం అయిపోయింది.కాలుష్యాన్ని తగ్గించడంతోపాటు రవాణా వ్యయాన్ని కూడా తగ్గిస్తున్న ఎలక్ట్రిక్ వాహనాలకు రోజురోజుకు డిమాండ్ పెరుగుతోంది. దేశమంతటా ఎలక్ట్రిక్ వాహనాలను ప్రవేశపెట్టాలన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం 'పీఎం ఈ-బస్ సేవ' పథకాన్ని ప్రారంభించింది. దీనికింద ఆయా రాష్ట్రాలకు విద్యుత్తు బస్సులను అందజేస్తారు. ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని తొలివిడతగా రాష్ట్రానికి 100 బస్సులను తెప్పిస్తున్నారు.రాజధాని అమరావతికి సమీపంలో గుంటూరు, విజయవాడ నగరాలున్నాయి. ప్రస్తుతం గుంటూరు నగరానికి విద్యుత్తు బస్సుల అవసరాన్ని గుర్తించిన చంద్రబాబు వచ్చే 100 బస్సులను గుంటూరు ఆర్టీసీకి కేటాయించనున్నారు. ఇందులో 20 బస్సులు అల్ట్రా డీలక్స్ సర్వీసులుగా నడుస్తాయి. మిగతా బస్సులన్ని పల్లెవెలుగు బస్సులకింద తిప్పుతారు. గుంటూరు నుంచి విజయవాడకు 20, గుంటూరు నుంచి పొన్నూరుకు 15, గుంటూరు నుంచి తెనాలికి 30, గుంటూరు నుంచి హైకోర్టుకు 5, గుంటూరు నుంచి సచివాలయానికి 5, గుంటూరు నుంచి చిలకలూరిపేటకు 10, గుంటూరు నుంచి సత్తెనపల్లికి 15 బస్సులు నడుపుతారు.

**ఒకసారి ఛార్జింగ్ చేస్తే 150 కిలోమీటర్లు**



వీటిని ఒకసారి ఛార్జింగ్ చేస్తే 150 కిలోమీటర్లు నడుస్తాయి. ప్రస్తుతానికి 100 కిలోమీటర్ల లోపు దూరం ఉన్న ప్రాంతాలకే వీటిని ఉపయోగిస్తారు. వీటికి ఛార్జింగ్ స్టేషన్ ను పెదకాకాని బస్టాండ్ వెనక ఆర్టీసీకి ఉన్న 3.5 ఎకరాల్లో ఏర్పాటు చేస్తున్నారు. భవిష్యత్తులో ఫాస్ట్ ఛార్జింగ్ కేంద్రాలు అందుబాటులోకి వస్తే పల్నాడు బస్టాండ్ లో కూడా ఏర్పాటు చేస్తారు. గుంటూరులో ప్రధానంగా కాలుష్యం ఎక్కువవుతుండటంతో దీన్ని తగ్గించేందుకు ముఖ్యమంత్రి ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం ఆర్టీసీలో ఎక్కువ కిలోమీటర్లు ప్రయాణించిన ఎక్స్ ప్రెస్ బస్సులను పల్లెవెలుగు బస్సుల్లా మార్చి తిప్పుతున్నారు. అయితే వీటి నిర్వహణ వ్యయం బాగా పెరుగుతుండటంతో విద్యుత్తు బస్సులవైపు ప్రభుత్వం మొగ్గుచూపింది. త్వరలోనే ఈ బస్సులు రాష్ట్రానికి రానున్నాయి.

# జనసేనలోనే జానీ మాస్టర్..పార్టీ సింబల్‌తో దర్శనం



అమరావతి :టాలీవుడ్ ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌పై లైంగిక వేధింపుల కేసు గురించి తెలిసిన విషయమే. తన దగ్గర పని చేస్తోన్న అసిస్టెంట్ డ్యాన్స్ మాస్టర్‌పై జానీ అత్యాచారానికి పాల్పడ్డారు.దీనికి సంబంధించి ఆ యువతి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు జానీ మాస్టర్‌పై జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. యువతి ఫిర్యాదుతో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు జానీ మాస్టర్?పై అత్యాచారం కేసు నమోదు చేశారు. 376,506,323 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.నాలుగు రోజులు పోలీసుల నుంచి తప్పించుకుని తిరిగిన జానీ మాస్టర్‌ను గోవాలో అదుపులోకి తీసుకున్నారు. 36 రోజులు జైలు జీవితం గడిపిన జానీ మాస్టర్ గురువారం బెయిల్‌పై బయటకు వచ్చారు. జైలు నుంచి బయటకొచ్చే సమయంలో జానీ మాస్టర్ మెడలో రెడ్ కలర్ టవల్ దర్శనం ఇచ్చింది. దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. పవన్ కళ్యాణ్ పార్టీ జనసేనకు రెడ్ కలర్ టవల్ ట్రేడ్ మార్క్ అన్న విషయం తెలిసిందే.దీంతో జానీ మాస్టర్.. జైలు నుంచి వచ్చే సమయంలో ఆయన రెడ్ కలర్ టవల్‌తో కనిపించడం ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. దీంతో జానీ మాస్టర్.. ప్రజలకు ఎలాంటి సందేశం ఇవ్వాలనుకుంటున్నారని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.అటు జనసేన సైతం తెలివిగా జానీ మాస్టర్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేయకుండా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని మాత్రమే సూచించింది.దీంతో జానీ మాస్టర్‌ను జనసేనలో ఉన్నారనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. అటు జానీ మాస్టర్ సైతం రెడ్ కలర్ టవల్‌తో కనిపించి, తాను ఇంకా జనసేనలోనే ఉన్నారని చూపించినట్టు అయింది. ఇక జానీ మాస్టర్‌పై అత్యాచార కేసు నమోదు కావడంతో ఆయనకు వచ్చిన జాతీయ అవార్డు రద్దు చేసిన సంగతి తెలిసిందే.ఇక జైలుకు వెళ్లడంతో పుష్ప-2లో ఆయన చేయాల్సిన సాంగ్‌ను మరొకరితో చేయించామని చిత్ర నిర్మాతలు ఇటీవలే తెలిపారు.

# జనసేనలోకి పవన్‌ను ఓడించిన నేత..!

అమరావతి : ఏపీలో రాజకీయం ఆసక్తి కరంగా మారుతోంది. ఎన్నికల్లో ఓటమి తరువాత వైసీపీ సీనియర్ నేతలు ఒక్కొక్కరుగా పార్టీ వీడుతున్నారు. అనూహ్యంగా జనసేనలోకి ఎంట్రీ ఇస్తున్నారు.ఇద్దరు రాజ్యసభ ఎంపీలు వైసీపీని వీడి..టీడీపీలో చేరారు. ఎమ్మెల్సీలు అదే బాట పట్టారు. ప్రధానంగా గోదావరి జిల్లాల్లో వైసీపీ లో క్రియాశీలకంగా వ్యవహరించిన నేతలు జనసేనతో టచ్ లోకి వెళ్తున్నారు. పవన్ ను ఓడించిన వైసీపీ నేత సైతం ఇప్పుడు జనసేన బాట పట్టినట్లు తెలుస్తోంది.వైసీపీ ఎన్నికల్లో ఓడిన తరువాత పలువురు నేతలు పార్టీ వీడుతున్నారు. కోస్తా, గోదావరి జిల్లాల్లోని వైసీపీ నేతలు పలువురు ఇప్పటికే పార్టీ వీడగా..మరి కొంత మంది అదే బాటలో ఉన్నారు. గుంటూరు, ప్రకాశం, క్రిష్ణా జిల్లాకు చెందిన వైసీపీ ముఖ్య నేతలు కూటమి పార్టీల్లో చేరుతున్నారు. ఇక, ఇప్పుడు గోదావరి జిల్లాలో పార్టీల్లో చేరికలు మొదలవుతున్నాయి. గోదావరి జిల్లాల్లో జనసేన లో చేరేందుకు నేతలు మొగ్గు చూపుతున్నారు. గతంలో జనసేన నుంచి గెలిచి వైసీపీకి దగ్గరైన రాపాక వరప్రసాద్ సైతం వైసీపీ వీడాలని నిర్ణయించారు. ఆయన టీడీపీ లేదా జనసేనలో చేరుతారని ప్రచారం సాగుతోంది.ఇక, 2019 ఎన్నికల్లో భీమవరంలో పవన్ ను ఓడించిన వైసీపీ నేత గ్రంధి శ్రీనివాస్ సైతం ఇప్పుడు పార్టీ వీడేందుకు సిద్దమైనట్లు తెలుస్తోంది. గ్రంధి శ్రీనివాస్ భీమవరంలో 2004 లో కాంగ్రెస్ నుంచి, 2019 లో వైసీపీ నుంచి విజయం సాధించారు. 2024 ఎన్నికల్లో జనసేన నుంచి పోటీ చేసిన పులపర్తి రామాంజనేయులు చేతిలో ఓడిపోయారు. ఓటమి తరువాత పార్టీకి.. రాజకీయ వ్యవహారాలకు




గ్రంధి శ్రీనివాస్ దూరంగా ఉంటున్నారు. 2024 ఎన్నికల సమయంలో భీమవరం లో గ్రంధి శ్రీనివాస్ పైన పవన్ కీలక వ్యాఖ్యలు చేసారు. భీమవరం లో భారీ మెజార్టీతో తమ పార్టీ అభ్యర్ధిని గెలిపించాలని పిలుపునిచ్చారు.గ్రంధి శ్రీనివాస్ 2019 ఎన్నికల్లో పవన్ ను ఓడించిన తరువాత జగన్ మంత్రివర్గంలో తనకు ఛాన్స్ దక్కుతుందని భావించారు. కానీ, మంత్రిగా అవకాశం దక్కలేదు. ఇప్పుడు పార్టీ ఓడటం.. జిల్లాలో మారుతున్న సమీకరణాలతో వైసీపీ వీడాలని నిర్ణయానికి వచ్చారు. జనసేనలో చేరాలని డిసైడ్ అయినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఇప్పటికే చర్చలు కూడా జరిగినట్లు సమాచారం. అయితే, గ్రంధి శ్రీనివాస్ గతంలో పవన్ ను ఓడించటం.. ఆ తరువాత ఆయన గురించి పవన్ చేసిన వ్యాఖ్యలతో ఇప్పుడు జనసేనలో అదే నేతను చేర్చుకుంటే

# మంత్రి నారా లోకేష్ మనవి, వైసీపీ దెబ్బ కొట్టాలని ప్లాన్, సీన్ రిపీట్!

అమరావతి :ఆంధ్రప్రదేశ్ లో అధికారంలో ఉన్న కూటమి పార్టీలలో తెలుగుదేశం పార్టీ పోషిస్తున్న పాత్ర గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నారు.జనసేన పార్టీ అధినేత ఉప ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఇక బీజేపీ కూడా కూటమి ప్రభుత్వంలో భాగం అయ్యింది. ఆంధ్రప్రదేశ్ లో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలో ఉండటంతో మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు మంచి జోష్ మీద ఉన్నారు.జగన్ సీఎం అయిన తరువాత వైసీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఏరైంజ్ లో జరిగిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో చాలా ప్రాంతాల్లో టీడీపీ, జనసేన పార్టీల సభ్యత్వం తీసుకోవాలంటే ప్రజలు భయపడిపోయిన సందర్భాలు చాలానే ఉన్నాయి. ఇప్పుడు దెబ్బకు దెబ్బ కొట్టాలని టీడీపీ పక్కాప్లాన్ చేస్తోంది టీడీపీ సభ్యత్వ కార్యక్రమం రికార్డు స్థాయిలో నిర్వహించాలని సీఎం చంద్రబాబు నాయుడు, ఆయన కుమారుడు, మంత్రి నారా లోకేష్ ఇప్పటికే ఆ పార్టీ నాయకులకు సూచించారు.తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మంత్రి నారా లోకేష్ ఎక్స్ లో చేసిన పోస్టు వైరల్ అవుతోంది. టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం మొదలైయ్యిందని, ప్రతిఒక్కరూ రూ 100 చెల్లించి పార్టీ సభ్యత్వం తీసుకోవాలని మంత్రి నారా లోకేష్ ఎక్స్ వేదికగా తెలుగు ప్రజలకు మనవి చేశారు. టీడీపీ సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తలకు రూ 5 లక్షల ప్రమాద భీమా ఉంటుందని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు.గతంలో టీడీపీ కార్యకర్తల కోసం కోట్లాది రూపాయలు డబ్బులు ఖర్చు చేసిన ఘనత మన తెలుగుదేశం పార్టీదే అని, టీడీపీ సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలు ప్రమాదంలో మరణిస్తే వారి కుటుంబ సభ్యుల వైద్య, విద్య, ఉద్యోగాల బాధ్యత తెలుగుదేశం పార్టీ తీసుకుంటుందని మంత్రి నారా లోకేష్ ఎక్స్ లో పోస్టు చేశారు. వెబ్ సైట్, మొబైల్, వాట్సాప్ లో టీడీపీ సభ్యత్వం తీసుకోవచ్చని, ప్రతి టీడీపీ కార్యకర్తకు మేము అండగా ఉన్నామని మంత్రి నారా లోకేష్ తెలుగుదేశం పార్టీ అభిమానులకు హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాల్లోని అన్ని ప్రాంతాల్లో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడానికి టీడీపీ నాయకులు పోటీ పడుతున్నారు.


# ఆత్మస్థైర్యం కోల్పోతున్నాం.. జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు..!

హైదరాబాద్ : ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వ్యవహారం రాష్ట్ర కాంగ్రెస్ కు తలనొప్పిగా మారింది. జీవన్ రెడ్డి బహిరంగంగానే పార్టీపై మాట్లాడుతున్నారు. తాజాగా ఫిరాయింపులతో ఆత్మస్థైర్యం కోల్పోయామని జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తనతో చెప్పకుండా బీఆర్ఎస్ ఎమ్మెల్యేను పార్టీలో చేర్చుకోవడంపై ఆయన తీవ్ర ఆవేదనతో ఉన్నట్లు తెలుస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో జగిత్యాలలో కాంగ్రెస్ నుంచి జీవన్ రెడ్డి, బీఆర్ఎస్ సంజయ్ పోటీ చేశారు. అయితే సంజయ్ గెలుపొందారు. ఆ తర్వాత ఆయన బీఆర్ఎస్ పార్టీలో చేరారు.దీంతో జీవన్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయడానికి సిద్ధమయ్యారు. అయితే మంత్రులు, సీనియర్ నేతలు జీవన్ రెడ్డి సర్ది చెప్పారు. అయినపట్టికీ ఆయన అసంతృప్తిగానే ఉన్నారు. జగిత్యాలలో అధికారులు ఏం చెప్పినా పట్టించుకోవడం లేదని ఆవేదనతో ఉన్నారు. తాజాగా జీవన్ రెడ్డి అనుచరుడు గంగారెడ్డి హత్యతో జీవన్ రెడ్డి మరింత మనస్తాపం చెందారు. గంగారెడ్డి హత్య చేసిన నిందితుడిని పట్టుకోవాలని రోడ్డు పై బైఠాయించారు. ఆయనకు తొడుగా ధర్మపురి ఎమ్మెల్యే, విప్ అడ్లూరి లక్ష్మణ్ నిరసనలో పాల్గొన్నారు.పోలీసులు తన మాట వినడం లేదని జీవన్ రెడ్డి ఆరోపించారు. అలాగే హత్య చేసిన నిందితుడు ప్రస్తుత ఎమ్మెల్యే సంజయ్ అనుచరుడిగా అనుమానం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ జీవన్ రెడ్డితో మాట్లాడారు. పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. జగిత్యాల జరుగుతున్న పరిణామాలను జీవన్ రెడ్డి మహేశ్ కుమార్ గౌడ్ వివరించారు. మంత్రి శ్రీధర్ బాబు కూడా జీవన్ రెడ్డితో



మాట్లాడారు. నిందితుడిని కఠినంగా శిక్షించే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అయినప్పటికీ జీవన్ రెడ్డి అసంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మధుయాష్కీ గౌడ్ జగిత్యాల వెళ్లి జీవన్ రెడ్డిని కలిశారు. ఆయన్ను బుజ్జగించే ప్రయత్నం చేశారు. అని అధిష్ఠానం చూసుకుంటుందని చెప్పారు. మరోవైపు మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి కూడా పలు వ్యాఖ్యలు చేశారు.జీవన్‌రెడ్డి ఒంటరి కాదన్నారు. సమయం వచ్చినప్పుడు జగ్గారెడ్డి అండగా ఉంటానని చెప్పారు. జీవన్‌రెడ్డి రాజకీయ జీవితం అంతా కాంగ్రెస్‌లోనే కొనసాగిందని గుర్తు చేశారు.జీవన్ రెడ్డికి అడుగడుగునా కష్టాలు వస్తున్నాయని చెప్పారు. జీవన్‌రెడ్డి ఆవేదన మీడియాలో చూసిన తర్వాత చాలా బాధ అనిపించినట్లు జగ్గారెడ్డి చెప్పారు. జగిత్యాల ప్రజలు జీవన్ రెడ్డిని ఎందుకు ఓడగొట్టారో తెలియడం లేదన్నారు. సంగారెడ్డి ప్రజలు తనను ఎందుకు ఓడించారు అర్థం కావడం లేదన్నారు.

# అయ్యప్ప స్వామి భక్తులకు గుడ్ న్యూస్




అమరావతి : లక్షలాది మంది అయ్యప్ప భక్తులకు గుడ్ న్యూస్. స్వామివారిని దర్శించుకోవడానికి శబరిమలకు వెళ్లే భక్తులు ఇకపై విమానాల్లో కొబ్బరికాయలను తమ వెంటే తీసుకెళ్లే వెసలుబాటు లభించింది. ఈ మేరకు బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ అనుమతులను మంజూరు చేసింది.వచ్చే ఏడాది జనవరి 20వ వరకు మాత్రమే ఈ సౌకర్యం అందుబాటులో ఉంటుంది. ఆ తరువాత దీన్ని రద్దు చేస్తారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న డైరెక్టరేట్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ నిబంధనల ప్రకారం విమానాల్లో ప్రయాణికులు ఎవ్వరు కూడా తమ వెంట కొబ్బరికాయలను తీసుకెళ్లే వెసలుబాటు లేదు.ఫలితంగా- అయ్యప్ప మాలధారణ చేసిన భక్తులు తమవెంట కొబ్బరికాయ, ఇరుముడిని తీసుకెళ్లడంలో ఇబ్బందులు ఎదురయ్యేవి. విమానాల్లో ఇరుముడిని తీసుకెళ్లే అవకాశం లేకపోవడం వల్ల రోడ్డు లేదా రైలు మార్గంలో శబరిమలకు వెళ్తోండటం ఆనవాయితీగా వస్తోంది.అయ్యప్ప భక్తులు ఎదుర్కొంటోన్న సమస్యలపై కేరళ ప్రభుత్వం, ట్రావెన్‌కూర్ దేవస్వం బోర్డు అధికారులు పౌర విమానయాన మంత్రిత్వ శాఖతో సంప్రదింపులు జరిపారు. వారికి వినతిపత్రాన్ని అందించారు. దీనిపై బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ సానుకూలంగా స్పందించింది. తాత్కాలిక సడలింపులు ఇచ్చింది.ఎక్స్-రే, ఎక్స్‌ప్లోజివ్ ట్రేస్ డిటెక్టర్, ఇతర పరీక్షల తర్వాత మాత్రమే కొబ్బరికాయలను విమానంలో తీసుకెళ్లడానికి అనుమతిస్తారు. కొబ్బరికాయలను వేగంగా మండే స్వభావం ఉన్న వస్తువుగా పరిగణించడం వల్ల దీన్ని విమానంలో తీసుకెళ్లడానికి అనుమతులు లేవు.ఇందులో ఉండే నూనె మంటలు వ్యాప్తి చెందడానికి కారణమౌతాయనే ఉద్దేశంతో దీన్ని నిషేధించింది. అదే సమయంలో ఇరుముడిలో నెయ్యితో నింపిన కొబ్బరికాయ, భక్తులు వివిధ పుణ్యక్షేత్రాల వద్ద సమర్పించుకోవడానికి సాధారణ టెంకాయలను కూడా తమవెంట తీసుకెళ్తుంటారు. వాటిని విమానంలో తీసుకెళ్లడానికి నిబంధనలు అంగీకరించవు.అయ్యప్ప స్వామి భక్తుల ప్రయాణ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ తాత్కాలికంగా ఈ నిబంధనలను సడలించింది. మకరవిళక్కు- పండళం పూజ ముగిసేంత వరకు అంటే వచ్చే ఏడాది జనవరి 20వ తేదీ వరకు ఈ సడలింపు అమలులో ఉంటుంది.

# ఆర్ఆర్‌బి అభ్యర్థులకు అలర్ట్.. 41,500 ఉద్యోగాల పరీక్షల షెడ్యూల్‌లో మార్పులు..

అమరావతి : ఆర్ఆర్‌బి అభ్యర్థులకు ముఖ్య గమనిక.. రైల్వేశాఖలో 41,500 ఉద్యోగాల భర్తీ కోసం గతంలో నోటిఫికేషన్ వెలువడిన సంగతి తెలిసిందే. అయితే, వాటి పరీక్షల తేదీలను కూడా ఆర్ఆర్‌బీ ఇటీవలే విడుదల చేసింది.తాజాగా, ఈ పరీక్షలకు సంబంధించిన షెడ్యూల్‌లో పలు మార్పులు చేసినట్లు అధికారులు తెలిపారు. వీటి రివైజ్డ్ నోటీసును కూడా ఆర్ఆర్‌బీ విడుదల చేసింది. ఆర్‌పీఎఫ్ ఎస్సై, టెక్నీషియన్, జేఈ రాత పరీక్ష షెడ్యూల్‌లో పలు మార్పులు చోటుచేసుకున్నట్లు తెలిపింది. ఈ పరీక్షలన్నీ వచ్చే (నవంబర్)నెల డిసెంబర్ నెలల్లోనే జరగునున్నట్లు పేర్కొంది. అయితే, పరీక్షలకు పది రోజుల ముందు ఎగ్జామ్ సిటీ, పరీక్ష తేదీ వివరాలను వెబ్‌సైట్‌లో పొందుపరచనున్నట్లు వివరించింది. ఇక, అడ్మిట్ కార్డుల విషయానికొస్తే, పరీక్షల నాలుగు రోజుల ముందు అడ్మిట్ కార్డు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని రైల్వే శాఖ తెలిపింది. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తప్పనిసరిగా ఆధార్‌కార్డును తీసుకు వెళ్లాల్సి ఉంటుంది. పరీక్ష సమయంలో ఆధార్ లింక్‌డ్ బయోమెట్రిక్ అథెంటికేషన్ తప్పనిసరి.

**వివిధ విభాగాల్లో పోస్టులు..**

ఆర్ఆర్‌బి గతంలో 41,500 ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందులో దేశంలోని అన్నీ రైల్వే జోన్లలో కలిపి మొత్తం 18799 అసిస్టెంట్ లోకో పైలట్ పోస్టులు, 452 ఆర్‌పీఎఫ్ ఎస్సై




పోస్టులు, 14298 టెక్నీషియన్ పోస్టులు, 7951 జూనియర్ ఇంజినీర్ పోస్టులు ఖాళీలున్నాయి. ఈ పోస్టులకు నియామక పరీక్షలు నిర్వహించనున్నారు. ఇక, ఈ పోస్టులకు దరఖాస్తు ప్రక్రియ కూడా ఇప్పటికే ముగిసింది. ఆయా పోస్టులను అనుసరించి రాత పరీక్షలు, స్కిల్ టెస్ట్, సర్టిఫికెట్ వెరిఫికేషన్, మెడికల్ పరీక్షల తదితరాల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

**మారిన ఆర్ఆర్‌బీ పరీక్షల షెడ్యూల్ ఇదే..**

పోస్టులు పరీక్ష తేదీలు

అసిస్టెంట్ లోకో పైలట్ 25.11.2024 నుంచి 29.11.2024 వరకు

## NCP-SP Releases Second List of 22 Candidates For Maharashtra Assembly Election



Sharad Pawar-led National Congress Party president Jayant Patil released the second list of candidates for the Maharashtra assembly elections on Saturday, October 26. A total of 22 candidates have been announced in the second list.In the first list, the names of 45 candidates of the NCP Sharad Pawar faction were announced.In the second list, Amit Bhaangre has been declared the candidate from Akola. Satish Patil has been made the candidate from Erandol. Satish Chavan's candidature has been announced from Gangapur. Ashwini Kadam from Parvati, Sandeep Kshirsagar, and Malshir Uttam Jankar from Beed have been announced.Shiv Sena UBT Released Second List of 15 Candidates for Maharashtra Assembly Election.On the seat-sharing among the Maha Vikas Aghadi, Patil said, "There will be no meetings now. Discussions are being held over the phone... All (Congress, Shiv Sena and NCP-SC) are contesting around 90 seats, there will be 2-3 seats more or less, so what Balasaheb Thorat has said is correct.""So far I have announced the names of 67 candidates and we will win in all the places."On this occasion, Jayant Patil has strongly attacked the Mahayuti government. He said that the work of making dear sisters happy is going on only for the elections. He said that the statement made about Jayshree Thorat was very unfortunate. The state saw how the dear sisters were treated. He said that cotton and soybean have suffered huge losses, but the Mahayuti government did not help the farmers, today two farmers are committing suicide.

Check Names Here

1. Erandole - Satish Anna Patil
2. Gangapur - Satish Chavan
3. Shahpur - Pandurang Barora
4. Paranda - Rahul Mote
5. Beed - Sandeep Kshirsagar
6. Arvi - Mayura Kale
7. Baghlan - Deepika Chavan
8. Yeola - Manikrao Shinde
9 Sinner - Uday Sangle
10. Dindori - Sunita Charoskar
11. Nashik East - Ganesh Geete
12. Ulhasnagar - Omi Kalani
13. Junnar - Satyasheel Sherkar
14. Pimpri Sulakshana - Shilwant
15. Khadakwasla - Sachin Dodke
16. Parvati - Ashwinitai Kadam
17. Akole - Amit Bhangre
18. Ahilya Nagar City - Abhishek Kalamkar
19. Malshiras - Uttamrao Jankar
20. Phaltan - Deepak Chavan
21. Chandgad Nandinitai - Bhabulkar Kupekar
22. Ichalkaranji - Madan Karande

A total of 45 candidates were announced in the first list by the NCP Sharad Pawar faction, while 22 candidates have been announced in the second list. A total of 67 candidates have been announced so far by the NCP Sharad Pawar faction.

# The End of the 'Chandrachud Era'! Sanjiv Khanna is the New Chief Justice of India! His true identity will astonish you

The tenure of D.Y. Chandrachud as the Chief Justice of the Supreme Court is coming to an end soon. CJI Chandrachud will retire on November 10. The name of his successor has now been revealed.It was already known that D.Y. Chandrachud himself had recommended the name of Justice Sanjiv Khanna, the seniormost judge of the Supreme Court, as the next Chief Justice of India.Now, it has been confirmed that President Droupadi Murmu has appointed him as the new Chief Justice of India.When will Justice Sanjiv Khanna take charge as the Chief Justice of the Supreme Court?The Union Minister of Law and Justice, Arjun Ram Meghwal, announced, "After consulting with the Honorable Chief Justice of India, the Honorable President, exercising the powers conferred by the Constitution of India, has appointed Justice Sanjiv Khanna of the Supreme Court as the Chief Justice of India. This appointment will take effect from November 11, 2024."It is reported that on October 24, Thursday, President Droupadi Murmu appointed Justice Sanjiv Khanna as the Chief Justice of the Supreme Court. The current CJI, D.Y. Chandrachud, will retire on November 10, and the very next day, Justice Sanjiv Khanna will take over the responsibilities as the Chief Justice.D.Y. Chandrachud took on the role of Chief Justice of the Supreme Court on November 8, 2022, and after serving for about two years, he is now set to retire. He recommended Justice Khanna as his successor. Now, President Murmu has appointed him as the 51st Chief Justice of India, and he is expected to serve in this role until May 13, 2025.Justice Sanjiv Khanna has been in the legal profession for over 40 years. He began his practice in 1983 at Tis Hazari Court in Delhi. After nearly 22 years, he was appointed as an Additional Judge of the Delhi High Court in 2005, and a year later,



he was made a permanent judge. In January 2019, he was elevated as a judge of the Supreme Court.Over the past few years, Justice Khanna has delivered significant judgments in various cases as a Supreme Court judge. These include the validation of the abrogation of Article 370, approval of the Central Vista project, and the case on the electoral bonds. Now, he will be seen taking on the role of the Chief Justice of India.

# Waqf Board swallows 1,200 acres of farmland in Vijaypura, farmers accuse govt officials of being in cahoots with the Board

On Thursday, 24th October, the farmers in Vijayapura district of Karnataka filed a petition to the district in-charge Minister MB Patil after receiving notices indicating that their lands belonged to the Waqf board.The controversy concerns 1,200 acres in Honwada village, Tikota taluk, with farmers claiming that officials are attempting to designate the area as the Shah Aminuddin Dargah, a religious institution. According to the reported notices sent by the tehsildar, the lands belong to the Waqf board citing old government records.As per the reports, Minister for Housing, Waqf, and Minority Welfare Department Jameer Ahmed Khan met with Waqf officers earlier this month to discuss 'encroachments' on Waqf lands. Following these discussions, officials made efforts to remove 'illegal encroachments', resulting in the issue of controversial notices."The notice claimed that the land belonged to Shah Aminuddin Dargah, but this dargah hasn't existed for centuries, and our families have owned this land for generations. Around 41 farmers have received notices, asking them to provide ownership records, but we are the rightful owners. If the government doesn't withdraw these notices, we will launch a massive protest," Suneel Shankarappa Tudigal, vice president of Honwada gram panchayat, said.However, officials from the Waqf Board claimed that the notices were based on a 1974 gazette announcement. "The land was marked as Waqf property by the state government, and this was documented in the gazette. However, a few notices were mistakenly sent to farmers. If they have valid land records, the Waqf board will not take any action against them," Tabassum, an official from the Vijayapura Waqf board was quoted as saying.Farmers have warned of large-scale protests



amid rising tensions, insisting that their grievances must be addressed. Notices have already been issued in parts of Vijayapur district, sparking concerns that more farmers may face similar challenges. Farmers in Honwada have declared they are ready to fight to protect their rights, pledging to continue their struggle until they receive justice."We have seen no justice yet. The district administration is quietly working to take our land away. If this continues, we will have no choice but to protest. Our land is our livelihood, and we will not let anyone take it from us," said another concerned farmer.In response to the mounting discontent, Karnataka's district in-charge minister, M.B. Patil, addressed the issue on social media, assuring farmers that no private land or properties unrelated to Waqf would be affected. "If any land is incorrectly marked as Waqf property, necessary steps will be taken to correct it. I have already discussed this with the district administration, and a meeting will be held to address farmers' concerns," he said. Patil urged farmers to remain calm and promised that their rights would be protected. Despite these assurances, tensions remain high as many farmers continue to worry about the possible loss of their land.In response to the claims, state Bharatiya Janata Party (BJP) officials have accused the state government of backing the Waqf board's actions at the expense of farmers."The Waqf board, under the Congress government's encouragement, is now attempting to seize farmers' land. This is nothing but appeasement politics," read a tweet from the BJP. The party also stated that Prime Minister Narendra Modi's NDA government intends to change the Waqf Act, which the Congress has opposed.BJP's Tejasti Surya also commented on the issue criticizing the state for targeting the farmer's lands. "Over 1,500 acres of their ancestral agricultural land with valid documents have been unilaterally claimed by the Waqf Board, threatening these farmer's livelihoods and generational property rights. For vote-bank politics & minority appeasement, the Congress government has empowered the Waqf Board with unbridled power to claim land across the country. Both in 1995 and 2013, Congress governments gave the Waqf Board unchecked powers to declare any land as Waqf after a quick inquiry, rule through its own tribunal with final authority, and also remove encroachments under Section 54," he said."Modi 3.0 Govt is committed to bringing in systemic reforms through the JPC on The Waqf (Amendment) Bill, 2024. We are also escalating such cases to the committee's attention to ensure justice and bring in lasting solutions. Will fight such cases in the High Court to safeguard farmer's rightful ownership and ensure no one is deprived of their land. No injustice will be tolerated," he added."If the farmers have valid ownership records predating this, their lands will not be affected," MB Patil meanwhile reiterated. The intensifying controversy has fueled calls for greater openness in Waqf property management and fairness to landowner rights. The government must act quickly to address farmers' concerns, protecting their rights while providing a clear and transparent strategy for managing Waqf lands.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

రాయల్ స్పోర్ట్స్




రాయల్ సినిమా

## ఆసీస్ టెస్టు సిరీస్‌కు తెలుగు కుర్రాడు.. కారణమిదే అనుకుంటా: కుంబ్లే




బోర్డర్ – గావస్కర్ ట్రోఫీలో భాగంగా ఆసీస్‌తో ఐదు టెస్టుల సిరీస్ కోసం టీమ్‌ఇండియా స్క్వాడ్‌ను బీసీసీఐ ప్రకటించిన సంగతి తెలిసిందే. తెలుగు కుర్రాడు నితీశ్‌కుమార్ రెడ్డికి చోటు దక్కింది. పేస్ ఆల్‌రౌండర్‌గా కీలకపాత్ర పోషిస్తాడనే ఉద్దేశంతో సెలక్టర్లు అతడి వైపు మొగ్గు చూపారు. ఆసీస్ పిచ్‌లు పేస్‌కు అనుకూలంగా ఉంటాయి. ఫాస్ట్ బౌలర్లు ఉన్నప్పటికీ బ్యాటింగ్ కూడా అత్యంత కీలకమే. గత సిరీస్‌లో శార్దూల్ ఠాకూర్ ఈ పాత్రను పోషించాడు. ఈసారి హార్దిక్ వస్తాడనుకుంటే.. అతడు టెస్టులు ఆడేంత ఫిట్‌నెస్ సాధించలేదని తెలుస్తోంది. పాండ్య కూడా సుదీర్ఘ ఫార్మాట్ ఆడేందుకు పెద్దగా ఆసక్తి లేనట్లుంది. దీంతో మేనేజ్‌మెంట్ నితీశ్‌పై నమ్మకం ఉంచింది. ఈక్రమంలో భారత స్క్వాడ్‌పై క్రికెట్ దిగ్గజం అనిల్ కుంబ్లే విశ్లేషించాడు. అతడితోపాటు కివీస్ మాజీ క్రికెటర్ సైమన్ డౌల్ కూడా తన అభిప్రాయాన్ని వ్యక్తంచేశాడు. న్యూజిలాండ్‌తో రెండో టెస్టు సందర్భంగా వీరిద్దరూ కామెంటేటర్లుగా వ్యవహరిస్తున్నారు. "నితీశ్‌కుమార్ ఎంపిక ఆశ్చర్యం కలిగించింది. అతడు పెద్దగా ఫస్ట్‌క్లాస్ క్రికెట్ ఆడినట్లు కూడా లేదు. అతడి గణాంకాల గురించి మాట్లాడేందుకు ఏమీలేదు. అయితే, నితీశ్‌కు మంచి టాలెంట్ ఉంది. పేస్‌ను వేయగలడు. నాణ్యమైన బ్యాటర్. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో తీవ్ర ఒత్తిడి ఉంటుంది. అలాంటి సమయంలో పరిణితితో ఆడాడు. అందుకేనేమో భారత సెలక్టర్లు నితీశ్ వైపు మొగ్గుచూపి ఉండొచ్చు" అని కుంబ్లే వెల్లడించాడు.

**శార్దూల్ స్థానంలో..**

"గత పర్యటనలో శార్దూల్ ఠాకూర్ మంచి ప్రదర్శన ఇచ్చాడు. ఇప్పుడు అతడి స్థానాన్ని నితీశ్‌కుమార్‌తో భర్తీ చేయనుంది. ఆసీస్‌లో కనీసం 15 ఓవర్లు బౌలింగ్ చేయడంతోపాటు 7 లేదా 8వ స్థానంలో విలువైన పరుగులు చేయాల్సి ఉంటుంది. అప్పుడే వచ్చిన అవకాశానికి న్యాయం చేసినట్లు అవుతుంది. భారత స్క్వాడ్ ఎంపిక బాగుంది" అని సైమన్ డౌల్ తెలిపాడు. నితీశ్ ఇప్పటివరకు 21 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లు ఆడి 708 పరుగులు చేశాడు. బౌలింగ్‌లోనూ 55 వికెట్లు పడగొట్టాడు. అంతర్జాతీయ టీ20ల్లోకి ఇటీవలే అడుగుపెట్టిన నితీశ్ 90 పరుగులు చేసి.. మూడు వికెట్లు తీశాడు.

## సీఎస్కే అభిమానులకు గుడ్‌న్యూస్..!

## రూమర్లకు చెక్ పెట్టిన ఎంఎస్ ధోనీ!





ఐపీఎల్ 2025 సీజన్‌కు ముందు మెగా వేలం జరగనుంది. ఆలోపు రిటెన్షన్, రైట్ టు మ్యాచ్‌తో ఆటగాళ్లను ఫ్రాంచైజీలు తమవద్దే అట్టిపెట్టుకోవాల్సి ఉంది. దీనికి గడువు అక్టోబర్ 31 వరకు మాత్రమే ఉంది. ఇప్పటివరకు ఏ ఫ్రాంచైజీ కూడా అధికారికంగా జాబితాలను విడుదల చేయలేదు. అయితే, ఒకేఒక్క ప్లేయర్ విషయంలోనే అభిమానుల్లో తీవ్ర స్థాయిలో ఉత్కంఠ నెలకొంది. అతడు ఈసారి ఐపీఎల్‌లో ఆడతాడా? లేదా? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. కానీ, తాజాగా ఆ స్టార్ ప్లేయర్ ఎంఎస్ ధోనీ ఓ కార్యక్రమంలో మాట్లాడిన మాటలు ఐపీఎల్‌లో పాల్గొనడంపై వస్తోన్న రూమర్లకు చెక్ పెట్టినట్లైంది. మరికొన్నేళ్లు క్రికెట్ ఆడేందుకు తాను సిద్ధమవుతున్నట్లు ధోనీ వ్యాఖ్యానించాడు. అంతేకాకుండా మరో మూడేళ్ల వరకు అతడిని మైదానంలో చూసే అవకాశం ఉంది. రిటైన్ చేసుకొనే ఆటగాళ్లను కనీసం మూడేళ్లపాటు ఆడించేందుకు అవకాశం ఉంటుంది. "క్రికెట్‌ను ఆస్వాదిస్తూ ఆడితే జట్టుకు, వ్యక్తిగతంగాను ప్రయోజనం ఎక్కువగా ఉంటుంది. ఇకపై నేను ఆడబోయే క్రికెట్‌ను మరింత ఆస్వాదించాలని అనుకుంటున్నా. ప్రొఫెషనల్ గేమ్ ఆడేవారు ఎల్లవేళలా ఎంజాయ్ చేయలేరు. కానీ, నేను మాత్రం అలా ఉండకూడదని భావిస్తున్నా. కానీ, ఇది చాలా కష్టమైందే. కమిట్‌మెంట్స్, భావోద్వేగాలు ఉంటాయి. వీటన్నింటినీ పక్కన పెట్టేసి రాబోయే కొన్నేళ్లు ఆటను ఆస్వాదిస్తా. అందుకోసం గత తొమ్మిది నెలలుగా ఫిట్‌నెస్‌పై దృష్టిసారించా. ఐపీఎల్‌లో కేవలం రెండున్నర నెలలు మాత్రమే ఆడతా. అందుకోసం పక్కాగా ప్లాన్ చేసుకోవాలి. అదే సమయంలో వ్యక్తిగతంగానూ జీవితాన్ని గడపాలి" అని ధోనీ వెల్లడించాడు.

## సాయి పల్లవితో అంటే.. ఇట్లుంటది మరి!



నేచురల్ బ్యూటీ సాయి పల్లవికి ఎలాంటి క్రేజ్ ఉందో అందరికీ తెలిసిందే. ఆమె నటిస్తున్న సినిమా వస్తుంటే చాలు.. బొమ్మ అదిరిపోద్ది అని అంతా ఫిక్స్ అయిపోతారు. ఆమె సెలక్షన్ అలా ఉంటుంది మరి. యాక్టింగ్ అయితే ఇక చెప్పక్కర్లేదు. పాత్రలో ఒదిగిపోతారు. తన నటనతో ఆ రోల్ కే వన్నెతెస్తారు. అలాంటి సాయి పల్లవి.. ఇప్పుడు అమరన్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారు. దివంగత మేజర్ ముకుంద్ వరదరాజన్ నిజజీవితం ఆధారంగా రాజ్ కుమార్ పెరియసామి తెరకెక్కించిన అమరన్ ను రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ బ్యానర్ పై కమల్ హాసన్ నిర్మించారు. ముకుంద్ వరదరాజన్ పాత్రలో కోలీవుడ్ హీరో శివ కార్తికేయన్, ఆయన భార్య ఇందు రెబెకా వర్గీస్ రోల్ లో సాయి పల్లవి నటించారు. రీసెంట్ గా విడుదల చేసిన ట్రైలర్ లో నేచురల్ బ్యూటీ తన పాత్రలో ఒదిగిపోయినట్లు కనిపించారు. అయితే ఇప్పుడు అమరన్ మూవీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చే ముందు ఏం జరిగిందో రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో బయటపెట్టారు సాయి పల్లవి. మేల్ ఓరియెంటెడ్ మూవీ అయిన అమరన్ చేసేందుకు తాను ముందు ఒప్పుకోలేదని తెలిపారు. చాలా మంది మేకర్స్.. అలాంటి ప్రాజెక్టుల్లో హీరోయిన్ షూటింగ్ పార్ట్స్ ను కట్ చేస్తున్నారని ఆరోపించారు. బయోపిక్స్ లో కూడా ఇలా జరుగుతుందని అన్నారు. నిడివి ఎక్కువ అయిందని అలా చేశామని చెబుతుంటారన్నారు. అందుకే అలాంటివి చేయనని రాతపూర్వకంగా ఇవ్వాలని అమరన్ దర్శకుడు రాజ్ కుమార్ ను తాను కోరానని తెలిపారు సాయి పల్లవి. ఆయన వద్ద స్వేచ్ఛగా మాట్లాడనని చెప్పారు. సినిమాలో హీరో రోల్ కు సమానంగా హీరోయిన్ రోల్ ఉంటుందని ఆయన తనకు హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. ఆ తర్వాత సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు పేర్కొన్నారు. తన వర్క్ ఫ్లో తగ్గిపోయినా పర్లేదు కానీ, తాను ఇప్పటికే ఫిక్స్ అయిన ఓన్ కండీషన్స్ కు విరుద్ధంగా వెళ్లనని క్లారిటీ ఇచ్చారు. ఎప్పుడైనా ఛాలెంజింగ్ రోల్స్ చేస్తేనే.. అది నటీనటుల డెవలప్మెంట్ కు ఉపయోగపడుతుందని చెప్పారు. దాని ద్వారా కొత్త మ్యాజిక్స్ క్రియేట్ అవుతాయని తెలిపారు. అలా తమ ప్యాషన్ ను కొనసాగించవచ్చని పేర్కొన్నారు. నార్మల్ రోల్స్ కొన్ని రోజులకే కనుమరుగు అవుతాయని అన్నారు. కానీ ఛాలెంజింగ్ రోల్స్ చేస్తే ఆ కిక్కే వేరు అన్నట్లు వ్యాఖ్యానించారు సాయి పల్లవి. మరి అమరన్ మూవీతో ఆమె ఎలాంటి హిట్ అందుకుంటారో వేచి చూడాలి.

## అది మిస్సైంది.. ఈ ఛాన్స్ పట్టేసుకుంది..!




సీతారామం సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన బ్యూటీ మృణాల్ ఠాకూర్. అంతకుముందు బాలీవుడ్ సీరియల్స్, సినిమాలు చేసిన మృణాల్ ఠాకూర్ సీతారామంలో చేసిన నూర్జహాన్, సీతామహాలక్ష్మి పాత్రలకు సూపర్ రెస్పాన్స్ తెచ్చుకుంది. తెలుగు ఆడియన్స్ ఒకసారి ఇష్టపడితే ఆ రేంజ్ ఎలా ఉంటుందో చూపిస్తున్నారు. సీతారామం హిట్ తర్వాత నానితో హాయ్ నాన్న సినిమాలో నటించింది మృణాల్ అది కూడా సక్సెస్ అందుకోగా ఇక తెలుగులో మృణాల్ కి తిరుగు లేదని అనుకున్నారు. కానీ విజయ్ దేవరకొండతో చేసిన ఫ్యామిలీ స్టార్ షాక్ ఇవ్వడం వల్ల అమ్మడు వెనకబడింది. ఎన్ని హిట్ ఇచ్చామన్నది కాదు ఒక ఫ్లాప్ పడితే చాలు అప్పటివరకు ఉన్న క్రేజ్ అంతా పోతుంది. ఐతే ఫ్యామిలీ స్టార్ లో కూడా మృణాల్ నటనకు మంచి మార్కులే పడ్డాయి. ఇదిలా ఉంటే బాలీవుడ్ లో కూడా వరుస క్రేజీ సినిమాల్లో ఛాన్స్ అందుకుంటుంది మృణాల్ ఠాకూర్. ఇక ఇప్పుడు లేటెస్ట్ గా కోలీవుడ్ నుంచి అమ్మడికి అవకాశాలు వస్తున్నాయని తెలుస్తుంది. తమిళంలో సూర్య సినిమాలో హీరోయిన్ గా ఆఫర్ అందుకుందట అమ్మడు. అసలైతే సూర్య నటించిన ప్రతిష్టాత్మక సినిమా కంగువలోనే మృణాల్ ని తీసుకోవాలని అనుకున్నారు. కానీ ఆ టైం లో అమ్మడు వేరే సినిమాల్లో కమిట్ అవ్వడం వల్ల కాదనక తప్పలేదు. ఐతే ఆ సినిమా ఛాన్స్ మిస్సైనా కూడా మరోసారి సూర్య సినిమా ఆఫర్ వచ్చినట్టు తెలుస్తుంది. సూర్య హీరోగా ఆర్జే బాలాజీ డైరెక్షన్ లో ఒక సినిమా ప్లానింగ్ లో ఉంది. కథా చర్చలు ముగిసిన ఈ సినిమా త్వరలోనే మొదలు కాబోతుంది. ఈ ప్రాజెక్ట్ లో ఫిమేల్ లీడ్ గా మృణాల్ ని దాదాపు కన్ ఫర్మ్ చేశారట. సో కంగువ మిస్సైనా కూడా మృణాల్ కి సూర్య సినిమా ఆఫర్ వచ్చింది. అదీగాక కంగువ లో హీరోయిన్ పాత్రకు అంత ప్రాముఖ్యత లేదన్న టాక్ వినిపిస్తుంది. సో మృణాల్ ఆ సినిమా చేయకపోవడమే మంచిదైందని అంటున్నారు. ఇప్పటివరకు హిందీ, తెలుగు సినిమాల్లో తన అభినయంతో మెప్పించిన మృణాల్ ఇక మీదట తమిళ ఆడియన్స్ కు తన టాలెంట్ చూపించనుంది. సూర్య సినిమా ఛాన్స్ అంటే అమ్మడికి ఇక వరుస అక్కడ అవకాశాలు వచ్చేస్తాయని చెప్పొచ్చు.

## ఎన్టీఆర్ - నీల్.. ఆ హీరోయిన్ ఏమందంటే..



'సప్తసాగరాలు దాటి' సిరీస్ తో ప్రేక్షకులకి చేరువ అయిన కన్నడ బ్యూటీ రుక్మిణి వసంత్. ఈ అమ్మడు 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెడుతోంది. ఈ చిత్రంలో నిఖిల్ కి జోడీగా రుక్మిణి నటిస్తోంది. మరో వైపు తమిళంలో శివ కార్తికేయన్ కి జోడీగా ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న సినిమాలో చేస్తోంది. మరో వైపు కన్నడంలో శివరాజ్ కుమార్ 'భారతి రంగల్' మూవీలో కూడా చేస్తోంది. ఇలా చేతినిండా సినిమాలతో రుక్మిణి ఫుల్ బిజీగా ఉంది. ఇదిలా ఉంటే ఎన్టీఆర్ హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో 'డ్రాగన్' మూవీ తెరకెక్కనుంది. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ 2025లో ప్రారంభం అవుతుందని తెలుస్తోంది. ఈ సినిమా క్యాస్టింగ్ ని ఫైనల్ చేసే పనిలో ప్రశాంత్ నీల్ ఉన్నారు. ఈ నేపథ్యంలో రుక్మిణి వసంత్ ని 'డ్రాగన్' మూవీలో ఎన్టీఆర్ కి జోడీగా కన్ఫర్మ్ చేసినట్లు ప్రచారం తెరపైకి వచ్చింది. ప్రశాంత్ నీల్ స్టోరీ అందించిన 'బఘీరా' మూవీలో శ్రీమురళీతో రుక్మిణి జతకట్టింది. ఈ మూవీ దీపావళికి రిలీజ్ అవుతోంది. ఈ కారణంగానే 'డ్రాగన్' సినిమాలో ఆమెని హీరోయిన్ గా కన్ఫర్మ్ చేసినట్లు టాక్ వినిపిస్తోంది. దీనిపై ఆమె తాజాగా ఓ ఇంటర్వ్యూలో క్లారిటీ ఇచ్చింది. నిజానికి ఆ మూవీ కోసం నన్ను ఎవరూ సంప్రదించలేదు. ఒకవేళ ఛాన్స్ వస్తే మాత్రమే వెంటనే సైన్ చేసేస్తాను. అదొక అందమైన రూమర్ అంటూ రుక్మిణి వసంత్ క్లారిటీ ఇచ్చింది. అయితే ఆమె ఎన్టీఆర్ తో జతకట్టేందుకు మాత్రం చాలా ఆసక్తిగా ఎదురుచూస్తుందని అర్ధమవుతోంది. ప్రశాంత్ నీల్ 'డ్రాగన్' చిత్రాన్ని భారీ బడ్జెట్ తో మాఫియా బ్యాక్ డ్రాప్ కథాంశంతో చేయబోతున్నారు. పాన్ ఇండియా ప్రాజెక్ట్ కాబట్టి స్టార్ హీరోయిన్ ని తీసుకునే ప్లాన్ లో ఉన్నారని టాక్ వినిపిస్తోంది. ప్రస్తుతం ఎన్టీఆర్ 'వార్ 2' షూటింగ్ లో ఉన్నారు. ఇది కంప్లీట్ అయ్యాక డ్రాగన్ సినిమా షూటింగ్ పై స్పష్టత వచ్చే అవకాశం ఉందనే ప్రచారం జరుగుతోంది. మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్ తో నిర్మించబోతోంది. ప్రశాంత్ నీల్ ఈ మూవీ ప్రీప్రొడక్షన్ వర్క్ పైన ఫోకస్ చేసినట్లు ఇండస్ట్రీ వర్గాలలో మాట్లాడుకుంటున్నారు.

## కెరీర్‌లో చెత్త దశ గురించి జాతీయ అవార్డ్ నటి



కృతి సనోన్ పరిచయం అవసరం లేదు. 1 నేనొక్కడినే- దోచేయ్ లాంటి తెలుగు సినిమాలతో సుపరిచితురాలు. ఇటీవల ప్రభాస్ ఆదిపురుష్ లో సీతగా నటించింది. మిమీ చిత్రంలో తన నటనకు గాను ఉత్తమ నటిగా జాతీయ అవార్డును అందుకుంది. బాలీవుడ్ లో క్రూ సినిమాతో కమర్షియల్ గా బంపర్ హిట్టు అందుకుని వరుస చిత్రాలతో ఇప్పుడు దూకుడుగా ఉంది కృతి. అయితే తన కెరీర్‌లో ఒక చెత్త దశ గురించి కృతి తాజా ఇంటర్వ్యూలో మాట్లాడింది. తన సినిమా దోపట్టీ ప్రమోషన్స్ లో భాగంగా మీడియాతో మాట్లాడుతున్న కృతి చాలా తెలియని విషయాలను బయటకు చెబుతోంది. తన కెరీర్ లో 'బరేలీ కి బర్ఫీ' షూటింగ్ పూర్తయిన తర్వాత, 15 నెలల పాటు తన వైపు ఆసక్తికరమైన సినిమాల్లో అవకాశాలేవీ రాలేదని కృతి చెప్పింది. చాలా కాలం విశ్రాంతి తీసుకున్నాను. నిరుత్సాహంగా అనిపించింది. ప్రజలు తనను మరచిపోవచ్చనే ఆందోళన చెందానని చెప్పింది. కెరీర్ లో ఎన్నో వైవిధ్యమైన పాత్రలతో మెప్పించిన కృతి సనన్ తాజా పాడ్ కాస్ట్ లో పలు ఆసక్తికర విషయాలను ముచ్చటించారు. తన కెరీర్ జర్నీ సహా పరిశ్రమలో బయటి వ్యక్తిగా ఎదుర్కొన్న సవాళ్ల గురించి కృతి మాట్లాడింది. కొన్నిసార్లు పరిశ్రమలో బంధుప్రీతి పాత్ర ఎలా ఉంటుందో చెప్పింది. హీరోపంతి, దిల్‌వాలే, మిమి, క్రూ వంటి చిత్రాల గురించి మాట్లాడింది. కృతి తన కెరీర్‌లోని ఒక చెత్త దశ గురించి మాట్లాడింది. 15 నెలల గ్యాప్ లో అవకాశాలు వచ్చిన వారిలో కొందరి కంటే తానే ఎక్కువ ప్రతిభావంతురాలిని అని భావించిన సందర్భాలు ఉన్నాయని, కానీ తనను విస్మరించారని కృతి పేర్కొంది. ఒక నటి లేదా నటుడు సినిమా నేపథ్య కుటుంబం నుండి కానప్పుడు పరిశ్రమలోని వ్యక్తులు వారిని గుర్తించడానికి చాలా సమయం తీసుకుంటారని .. చివరికి వారికి ఇవ్వాల్సిన పాత్రలను ఇస్తారని చెప్పింది. తన కుటుంబం నుంచి సపోర్ట్ లభించకపోవడంతో ఇండస్ట్రీకి వచ్చాక ఏదీ అంత ఈజీ కాలేదని కృతి వాపోయింది. అయితే అదే సమయంలో తనతో పోల్చితే ఇతరుల అభివృద్ధి అంత సులువు కాదని, పరిశ్రమలో ఒక విధమైన గుర్తింపు కోసం తాను కష్టపడ్డానని చెప్పింది. ఒక నటి లేదా నటుడి విజయానికి ప్రతిభ లేదా మార్కెటింగ్ ముఖ్యమా? అని హోస్ట్ కృతిని అడిగారు. ప్రతిభ చాలా ముఖ్యమైనది అని కృతి నమ్మకంగా స్పందించింది. మార్కెటింగ్ ఒక నటుడి దృష్టిని ఒకటి లేదా రెండు సార్లు ఆకర్షించడంలో సహాయపడవచ్చు. కానీ నటన అనేది ప్రతిభపై మాత్రమే ఆధారపడి ఉంటుంది.. అని తెలిపింది. ప్రేక్షకులు చాలా తెలివైనవారు.. ఎవరైనా ప్రతిభావంతులు కాకపోతే, వారి పేరు వెనుక ఎంత మార్కెటింగ్ ఉన్నప్పటికీ ఎక్కువ కాలం నిలబడలేరు.. అని తెలిపింది. కృతి ఇంకా మాట్లాడుతూ చాలా మంది సినిమా కుటుంబాల నుంచి వచ్చిన పిల్లలకు అద్భుతమైన అవకాశాలు ఇచ్చారు. అయితే వారికి అవసరమైన ప్రతిభ లేదనే కారణంగా ఇంకా విజయవంతం కాలేదు.. అని వెల్లడించింది.

## జయం రవితో పెళ్లి వార్తలపై హీరోయిన్ స్పందన

ప్రియాంక అరుల్ మోహన్ పరిచయం అవసరం లేదు. తెలుగు హీరో నాని సరసన పలు చిత్రాల్లో నటించింది. ఇటీవలే సరిపోదా శనివారంతో హిట్టందుకున్న ఈ బ్యూటీ తదుపరి పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సరసన `OG`లో కనిపించనుంది. ఈ సినిమా షూటింగ్ జరుగుతోంది. మరోవైపు తమిళంలోను పలు చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది. వాటిలో ఒకటి బ్రదర్. ఈ సినిమాలో జయం రవి సరసన ప్రియాంక కథానాయికగా నటించింది. ఇప్పుడు తన ఎంగేజ్‌మెంట్‌పై వస్తున్న రూమర్‌లపై క్లారిటీ ఇచ్చింది. స్టార్ హీరో జయం రవితో పూలదండలు మార్చుకుంటున్న ఫోటో ఒకటి వెబ్ లో కనిపించడంతో నిశ్చితార్థం గురించి ఊహాగానాలు మొదలయ్యాయి. అయితే వైరల్ అయిన ఫోటోగ్రాఫ్ ఈ అందమైన జంట నటిస్తున్న బ్రదర్‌చిత్రం ప్రారంభోత్సవ వేడుకకు సంబంధించినది అని తెలిసింది. నిజానికి సినిమా లాంచింగ్ వేడుకల్లో .. తమిళ చిత్ర పరిశ్రమలో పూల మాలలు ధరించడం పరిపాటి. బ్రదర్ ప్రారంభోత్సవ వేడుకలో నటీనటులు, సాంకేతిక నిపుణులు పూలమాలలు ధరించారు. ఈ సంప్రదాయం గురించి తెలియక ప్రజలు తికమకపడ్డారు.. అది నిజమైన వివాహ వేడుక లేదా నిశ్చితార్థ వేడుక అనుకుని పొరబడ్డారు. ప్రియాంక మోహన్ – జయం రవి పూలమాలలు ధరించి కనిపించడంతో నిశ్చితార్థం గురించి పుకార్లు వచ్చాయి. అంతేకాదు ఇటీవలే జయం రవి తన భార్యకు విడాకులు ఇచ్చాడు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com